ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003
ఉదయం ★ ★
Regd: A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110151

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం, 1కి	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 321 :: సికిందరాబాద్, 29-8-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

పంజాబీసుబా యేర్పాటు యావద్భారతానికీ ప్రమాదకరం

భాషాప్రయుక్తరాష్ట్రసూత్రం ఆధారాలా అమలు జరిగితే దేశం ముక్కచెక్కలవుతుందని నెహ్రూ హెచ్చరిక

సంత్ ఫతేసింగ్‌తో చర్చల అనంతరం లోక్‌సభలో ప్రధాన మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 28

పంజాబీసుబా నిర్మాణాన్ని సమగ్రతతోనూ దృఢనిశ్చయంతోనూ వ్యతిరేకిస్తూనే ప్రధాని శ్రీ నెహ్రూ నేడు మాస్టర్ తారాసింగ్‌ను నిరశనదీక్ష మానవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

దేశం మొత్తంమీద ఎంతో అభివృద్ధి పొంది పటిష్టమైన ఆర్థిక స్థితితో తులతూగే పంజాబును విడగొట్టడం ఏ విధంగానూ వాంఛనీయం కాదు. ఈ విభజన అనేదే జరిగితే అది ఆ రాష్ట్రీయులకేకాక దేశానికి కూడా హానికరం. అని నేడు లోక్ సభలో భారత ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

సంత్ ఫతేసింగ్‌తో చర్చలపై ప్రకటన చేస్తూ నెహ్రూ పైవిధంగా అన్నారు.

తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ పంజాబీసుబా ఉద్యమం మత ప్రాతిపదిక మీదనే ఆరంభమైందన్నారు.

"అసలు ఈ పంజాబీసుబా అంచ ఎప్పుడూ సమర్థనీయం కాదు. అందులో తృతీయపంచమం ప్రజాళికకు అంకురార్పణ జరిగిన ఈ సమయంలో విభజన కోరడం పంజాబుకి పెదముప్పు. ఈ దెబ్బనుండి కోలుకోవాలంటే కొన్ని సంవత్సరాలు చాలవు" అన్నారు నెహ్రూ

పంజాబీ సుబా అంటూ ఏర్పడితే అది అని రాష్ట్రాల కంటె చిన్నదే అవుతుంది. అయినా అది స్వయం సమృద్ధం కాదని నేననను

దేశంలోని రాష్ట్రాలలో పంజాబు కంటె సమైక్యత కల రాష్ట్రం మరోటి కనిపించదు. ఈ నాడు దాన్ని విభజించమనడం సాంఘికంగా ఆర్థికంగా దుస్థితిని కోరితెచ్చుకోవడమే

భాషా సమస్య

భాషా విషయకంగా పంజాబీ దెబ్బ తింటుంది అదినరే, విశాల దృక్పథంతో దేశం నలుమూలలా ఉన్న శిక్కులు తినే దెబ్బ అంతి కంటె ఎక్కువ కాగలదు

"భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రం సర్వే సర్వత్రా అనుసరించబడిందనీ, ఒక్క పంజాబునే దాని నుండి వేరుచేశారనీ అనడం సబబు కాదు. దేశంలోని ఏ రాష్ట్రము ఏక భాషా ప్రాంతముగా దు అయితే పంజాబులో ఉన్న ఐక్యభావం మరే రాష్ట్రంలోనూ కనిపించదు "అన్నారు నెహ్రూ

తమ నుదీర్ఘోపన్యాసంలో నెహ్రూ ఇంకా ఇలా అన్నారు.

"భాషా ప్రయుక్త రాష్ట్ర సూత్రం సిద్ధాంత రీత్యా ఆమోదనీయమే అయినా దాని అంచులు చూద్దామనుకుంటే మాత్రం అది హానికరమే ఈ విధంగా విభజన ప్రారంభిస్తే భారత దేశం శత సహస్ర శకలాలుగా తయారవుతుంది."

ప్రాంతీయ పక్షం అమలు విషయమై విచారణ సంఘాన్ని నియమించడానికి, శిక్కులకు జరుగుతూన్న అన్యాయాల పరిశీలనకుతాను సుముఖంగా ఉన్నట్లు సంత్ ఫతేసింగ్‌కు వివరించినట్లు చెప్పారు.

ఏది ఏమైనా పంజాబీసుబా నిర్మాణం సూత్రరీత్యా ఆచరణ రీత్యా హానికరమేనని తమ విశ్వాసమన్నారు ప్రధాని.

ఈ నిరాహార దీక్షలు ప్రజాస్వామ్యానికి, పార్లమెంటరీ విధానానికి ఎంత మాత్రంతగనివి అన్నారు ఈ నిరాహార దీక్షలుతెచ్చే సమస్యలు మరి ప్రమాదకరాలుగా తయారు కాగలవు అన్నారు.

ఈ సమస్యపై చర్చకు సావకాశం కావాలని ఆచార్య హీరేన్ ముఖర్జీ కోరగా రేపు సాయంకాలం ఆ అవకాశం కలిపిస్తామని సభాపతి అన్నారు.

దీక్షావిరమణ చేయించటానికి ప్రయత్నాలు

న్యూఢిల్లీ ఆగస్టు 28

తారాసింగ్‌చేత దీక్షా విరమణ చేయించే ప్రయత్నంలో ఇవాళ ఉదయం 4గురు హిందూ నాయకులు అమృతసర్‌కు విమానంలో వెళ్ళారు

వీరు శ్రీ మాల్వీయ, పండ్రికర్మ, హనుమంత్ దిగ్విజయనాథ్ శ్రీ కె.యం. మున్షీ శ్రీ చౌధరి కర్తార్ సింగ్

పాటియాల మహారాజు కార్యదర్శి శ్రీ సూర్యజ్యోతిసింగ్ ధిలన్‌కూడా వీరితో పాటు వెళ్ళారు నేటిసాయంకాలానికి వారు ఢిల్లీకి తిరిగివచ్చు

తారాసింగ్ ఆరోగ్యం

అమృత్‌సర్ ఆగస్టు 28

14 రోజులనుంచీ నిరాహారదీక్ష సాగిస్తున్న మాస్టర్ తారాసింగ్ చాలా బలహీనంగాను అలసటగాను కనిపిస్తున్నారు ఇవాళ ఉదయమే డాక్టర్లు ఆయనను పరీక్షించారు. రాత్రికి గంటలు మాత్రమే నిద్రించగలిగారు.

గుండె ఈపిగితిత్తులు యథాప్రకారంగానే పనిచేస్తున్నాయి

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్యం

అమృత్‌సర్ ఆగస్టు 28

14 రోజుల నుంచీ నిరాహారదీక్ష సాగిస్తున్న యోగిరాజ సూర్యదేవ్ పొత్తికడుపులో చాల బాధ పడుతున్నాడు వేళ్లు కాంగర్లు పోతున్నాయని డాక్టర్లు ప్రకటించారు

యోగిరాజ్ గత రాత్రి 2 గంటల మాత్రమే నిద్రించగలిగారు ఆయన గుండె ఊపిరి తిత్తులు మాత్రం యథాప్రకారంగానే పనిచేస్తున్నాయి



చరిత్ర శాస్త్రవిజ్ఞానం తెలుగు ఉర్దూ అకాడెమీ ఆధ్వర్యంలో గత శనివారంనాడు జూబ్లీ హాలులో జరిగిన సమావేశంలో నాలుగు కొత్త గ్రంథాలను యు. పి. గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఆవిష్కరించినప్పటి దృశ్యం

చారకమాస్ వద్ద మునిసిపల్ సిబ్బందిపై ఉద్రిక్త మూకదాడి

20 మందికి గాయాలు

హైదరాబాద్ అగస్టు 28

చార్‌కమాస్ వద్ద నగల వరకులు అనుమతిలేకుండా చేసిన నిర్మాణాలను కూల త్రోయడానికై నేటి సాయంత్రం యత్నించిన నగరపాలక సంఘ సిబ్బంది పై ఉద్రిక్తులైన జనం రాళ్ళు రువ్విన కారణంగా 20 మందికి పైగా గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్, 5గురు కానిస్టేబిల్స్, డజనుమంది నగరపాలకసంఘ సిబ్బంది వున్నారు మరి యిదరు స్త్రీలుగూడా గాయపడినట్లు తెలుస్తోంది.

నగర పాలక సిబ్బందికి శ్రీ టి యస్ స్వామి అనే యింజనీరు నాయకత్వం వహించి కొదిమంది పోలీసుల సహాయంతో అనుమతిలేకుండా నగరపాలక సంఘస్థలాన్ని ఆక్రమించి చేసిన నూతన నిర్మాణాలనుకూల త్రోయటం ప్రారంభించారు. ఈ నిర్మాణాలు నగల దుకాణాలముందు వున్న కాలిబాటపై జరిగాయి. దాదాపు 150 మంది ఒక్కసారిగా వీరి నిమట్టు ముట్టి రాళ్ళు రువ్వటం సాగించారు. అదనపు పోలీసు దళం సహాయం రావటంతో గుంపు చెదిరిపోయింది అప్పటికే దాదాపు 20 నుండికి పైగా గాయపడటం సంభవించింది. నేరాన్ని నమోదుచేయటం జరిగిందిగాని, అరెస్టులు మాత్రమేమీ జరగలేదు.

ఈ సంఘటన జరిగిన అనంతరం కాలిబాటలపై నూతన నిర్మాణాలను కూలద్రోయటానికి నగర పాలక సంఘం పూనుకోవటం "తొందరపాటుతో గూడిన చర్యగా" అభివర్ణిస్తూ అఖిలాంధ్ర నగల వరకులు దుకాణాలు మూసివేసి హర్తాల్ ప్రకటించారు. నేడు గూడా హర్తాల్ చేస్తారట

నలుగురు అకాలీ కార్యకర్తల అరెస్టు

లూధియానా, ఆగస్టు 28

నలుగురు ప్రముఖ అకాలీ కార్యకర్తలు శ్రీయుతులు మోహిందర్ సింగ్ నుబి, నానక్‌సింగ్ పరేశ్, కృపాల్‌సింగ్, గోపాల్‌సింగ్‌ను నిషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకుగాను పోలీసులు నేడు అరెస్టుచేశారు. వీరుకాక మరో 60 మంది ఇతరులను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

పంజాబీ సుబాసమస్యపై నేడే లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పంజాబీ సుబాసమస్య పైన, సంత్‌ఫతేసింగ్‌తో తమ చర్చల గురించి ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన పైన లోక్‌సభ రేపు సాయంకాలం 4 గంటలకు చర్చ జరుపుతుంది

ప్రొఫెసర్ హీరెన్ ముఖర్జీ అధ్యక్షతపై సభాపతి ఈ చర్చకు సమయం కేటాయించారు.

విధాన సభకే శ్రీ సంజీవయ్య పోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 28

తాను లోక్‌సభకు పోటీ చేస్తానని తప్పనిసరి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ విలేకరులతో అన్నారు.

రాష్ట్ర విధాన సభకు పోటీ చేయాలని ఇదివరకే నిర్ణయం గైకొన్నామని అదేప్రకారం నామినేషను కూడా దాఖలు చేశామని అయన అన్నారు. అందువల్ల తాను లోక్ సభకు వెళ్ళుతున్నాడనటం నిజంకాదని అయన అన్నారు.

మరి 10 ఏళ్ళ పాటైనా విదేశ సహాయం అవసరం

రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ ప్రకటన

లండన్, ఆగస్టు 28

భారత దేశానికి కనీసం మరి పదేళ్ళ వరకైనా విదేశ సహాయం అవసరముంటుందని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శ్రీ హెచ్ వి. ఆర్. అయ్యంగార్ నేడిక్కడ అన్నారు.

విదేశ సహాయం లేనిదే వస్తుత అభివృద్ధి రేటును మేము కాపాడజాలమని అయన అన్నారు. బ్రిటన్‌లోని భారత వాణిజ్య మండలి ఏర్పాటు చేసిన ఒక విందులో మాట్లాడుతూ అయన పైవిధంగా అన్నారు.

నేపాల్ రాజుకు ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

నేపాల్ రాజు మహేంద్ర రాణరత్న నేటి మధ్యాహ్నం రెండు గంటలకు ఇక్కడికి చేరారు.

పాలం విమానాశ్రయంలో రాజదంపతులకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, ఇతర మంత్రులు, త్రివిధ సేనలఅధిపతులు స్వాగతమిచ్చారు.

రాయల్ విమానం నుంచి రాజు దిగుతుండగా అయన గౌరవార్థం 21 తూటాలు పేల్చటం జరిగినది

ఢిల్లీ మేయర్ రాజును పూలమాలాలంకృతుని చేశారు

తర్వాత త్రివిధ సేనలకు చెందిన సమిష్టిదళం రాజుకు సైనికవందనం సమర్పించినది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 28

ప్రారంభ ధర	34 48
ముగింపుధర	34-47

బెర్లిన్‌పై ప్రాక్పశ్చిమ సమావేశం

జర్మనీ విదేశాంగ మంత్రి సూచన

బాన్ ఆగస్టు 28

త్వరలో ప్రాక్పశ్చిమ చర్చలు ప్రారంభించాలని పశ్చిమ రాజాలు రష్యాకు ప్రతిపాదించగలవని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి డాక్టర్ హీనరిచ్ వాన్ బ్రెంటానో నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

జనాభా విధానం ప్రాముఖ్యం

ప్రధాని ఉద్ఘాటన: ప్రణాళికపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 18

మొదటి రెండు ప్రణాళికలలో చేపట్టిన పనుల ఫలితంగా తృతీయ ప్రణాళికలో అతర్వాత రానున్న ప్రణాళికలలో దేశం మరింత శీఘ్రగతి అభివృద్ధి సాధ్యం కాగలదని విశ్వాసంతో ముందుకు చూడవచ్చునని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో అన్నారు

తృతీయ ప్రణాళిక ముసాయిదాను సభ ఆమోదానికై ప్రతిపాదిస్తున్న ప్రధాని ఎన్నికష్టాలు, లోపాలు ఉన్నప్పటికీ భారత మహారథం ముందుకు సాగిపోగలదని ప్రజలు ముందుకు సాగిపోగలరని ప్రధాని ఉద్ఘాటించారు

రోజురోజుకి విస్తృతమౌతున్న ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా జనాభా విధానం ప్రాముఖ్యాన్ని నొక్కివెబుతూ ప్రధాని కుటుంబ నియంత్రణ విషయంలో లోగడ గైకొన్న చర్యలు వచ్చే కొన్ని సంవత్సరాలలో ఫలితాలనిచ్చి అదుపులోకుండా జనాభా పెరగటం వల్ల అభివృద్ధి ప్రణాళికలు నిష్ఫలం కాకుండా ఉండే పరిస్థితి ఏర్పడగలదని అయన అన్నారు.

ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రణాళికపై చర్చను ప్రారంభించారు ఈ చర్చ మూడు రోజులపాటు సాగుతుంది

నేటి చర్చలో ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ ముకుల్ బిహారీలాల్ శ్రీ కె. కె. పా ప్రభృతులు ప్రసంగించారు.

అన్ని రాష్ట్రాలలో కాంగ్రెసుకు మెజారిటీ

శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28

వచ్చే సాధారణ ఎన్నికల్లో యేరాష్ట్రంలోకూడా కాంగ్రెస్ పార్టీ యితరులతో ఎన్నికల పొత్తు కుదుర్చుకోదని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పునరుద్ఘాటించారు.

రాజ్‌భవన్‌లో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఒరిస్సాలో తాము నిజానికి ప్రతిపక్ష స్థానాన్నే వాంఛించి నప్పటికీ కాంగ్రెస్ తన కాళ్ళపై తాని నిలబడి పోటీ జేసిన ఫలితంగా అధిక స్థానాలను సంపాదించుకోగలిగినదని శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో జ్ఞాపకంచేశారు

కేరళ ఎన్నికల్లో ఇతర పార్టీలతో చేతులు కలిపారు గదా అని ఒక విలేఖరి అనగా సమాధానమిస్తూ, ఆ రాష్ట్రంలో ఆ సమయంలో వున్న రాజకీయ క్లిష్ట పరిస్థితులలో ఆ చర్య తప్పనిసరియైనదని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

కేరళ ఉపఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేయడట

కేరళ అసెంబ్లీకి జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయటం జరగదని శ్రీ రెడ్డి వెల్లడించారు కాని అక్కడ మిశ్రమప్రభుత్వం కొనసాగుతున్నకారణంగా ప్రజాసోషలిస్టులు పోటీ చేస్తున్న నియోజక వర్గాలు మినహా మిగిలిన పార్లమెంటు స్థానాలన్నిటికి కాంగ్రెస్ పోటీ చేస్తుందని గూడా వీరు వివరించారు కుల మత తత్వ వాదులను గాని, కమ్యూనిస్టులను గాని, తాము బలపరచబమనే ప్రశ్నే ఉద్భవించదని వీరన్నారు.

"వచ్చే ఎన్నికల్లో దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు విజయం తథ్యం" అని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు అశాభావం వ్యక్తపరిచారు.

కాంగ్రెస్ టిక్కెట్టుకై జరిగేపోట విషయం వస్తాపిస్తూ అంత సులభంగా ఎవ్వరికీ టిక్కెట్టు యివ్వటం జరగదనీ, ప్రదేశ్ కాంగ్రెస్ పంపు ప్రతినిధులూ, అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధులూ జాగ్రత్తగా ప్రతి వ్యక్తిని గురించి పరిశీలించి తగిన అర్హతలున్న వారికి టిక్కెట్లు మంజూరు చేయటం జరుగుతుందని శ్రీ రెడ్డి వివరించారు.

శ్రీ అభ్యర్థుల విషయంలో అయా నియోజక వర్గాలలో తగిన వారికి టిక్కెట్టు యివ్వటం జరుగుతుందన్నారు అల్పసంఖ్యాకవర్గానికిగూడా తగిన అవకాశాలు యివ్వటం జరుగుతుందనీ, ఉత్తమమైన అభ్యర్థులకు అన్యాయం జరగదనీ వారుతెలియజేశారు కులమత ప్రాతిపదికపై అల్పసంఖ్యాక వర్గానికి టెంబామని చెప్పకూడదు వారి అభ్యర్థులకు మాత్రం కాంగ్రెస్ టిక్కెట్లు దురకపోతాయన్నారు.

నవంబరుకల్లా టిక్కెట్లు పొందిన అభ్యర్థులు పూర్తి జాబితా ప్రకటించటం సంభవమని శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

ఇత్తెహాద్ సభ్యునికి పి. సి. సి. చేయూత

శ్రీ సంజీవరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 28

ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సభ్యుని హైదరాబాదు నగరపాలక సంఘం స్థాయీ సంఘంలోకి తీసుకోవటంలో కాంగ్రెస్ తప్పుచేసినట్లుగా శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అభిప్రాయ పడ్డారు.

పత్రికలవారితో మాట్లాడుతున్న శ్రీ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అలాంటి తప్పుదంచేయటానికి ఏయేవరిస్థితులు దోహదంచేశాయో తాము పరిశీలించి తెలుసుకోగలమని తెల్పారు అలాంటి తప్పుతిరిగి చేయకుండా వుండేందుకు ప్రదేశ్ కాంగ్రెసుకు తగిన సలహా యివ్వదలచామనిగూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దశవర్ష నియమానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం

తాము సూచించిన దశవర్షానంతర పదవీ విరమణ నియమాన్ని అమలు చేయటంలో ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించగలదని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు నేడు అభిప్రాయం వెల్లడించారు.

పది సంవత్సరాలు అధికార పదవి బాధ్యతలు వహించినవారు అసెంబ్లీస్థానాలకు పోటీచేయరాదనేదే తమ ముఖ్యోద్దేశ్యం అని సంజీవరెడ్డి తెలియజేశారు.

ఈ నియమానుసారం స్థానికపరిపాలనాశాఖా మంత్రి శ్రీ నరసింగరావు వచ్చే ఎన్నికల్లో పోటీచేయకుండా ఆంధ్రప్రదేశ్‌లోని యితరులకు మార్గదర్శి అవుతున్నందుకు శ్రీ సంజీవరెడ్డి హర్షం వెలిబుచ్చారు.

శ్రీ బూర్గుల ప్రయాణం

హైదరాబాద్ ఆగస్టు 28

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు నిన్న సాయంత్రం రైలులో ఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు. అక్కడినుండి లండన్‌కు వెడుతుంది.

శ్రీ కరాంజియా రిట్ పిటిషన్ త్రోసివేత

రెండున్నర గంటల ప్రాథమిక విచారణ అనంతరం సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ ఆగస్టు 28

బొంబాయి నుంచి వెలువడే ఇంగ్లీషు వార పత్రిక "బ్లిట్జ్" సంపాదకుడు శ్రీ ఆర్. కె కరాంజియా, ఆ పత్రిక న్యూఢిల్లీ విలేకరి శ్రీ ఎ రాఘవన్ సభా హక్కులకు భంగం కలిగించారని, సదరు ధిక్కరించారని లోక్‌సభ గైకొన్న నిర్ణయం. శ్రీ కరాంజియా సభముందు హాజరై మందలింపును పొందాలని జారీ చేసిన ఆదేశం చెల్లనేరదంటూ వారిద్దరు పెట్టుకొన్న రిట్ దరఖాస్తును లోక్‌సభ రాజ్యాంగ సంబంధమైన బెంచి నేడు ప్రాథమిక విచారణ అనంతరం కొట్టివేసినది.

ఏడుగురు సభ్యులు కల ఆ బెంచికి న్యాయమూర్తి ఎస్ కె దాస్ అధ్యక్షత వహించారు ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయిన కోర్టులో రెండున్నర గంటలపాటు సాగిన [illegible] అంశాలను కోర్టు పై పెట్టి యాన్ని గైకొన్నది.

రక్షణ శాఖ పద్దు పై చర్చ సందర్భంలో లోక్‌సభలో అచార్య కృపలానీ చేసిన ప్రసంగానికి సంబంధించి "బ్లిట్జ్"లో ప్రచురింపబడిన ఒక వ్యాసాన్ని పురస్కరించుకొని ఈ హక్కుల సమస్య ఉద్భవించినది.

రాజ్యాంగం 19 (1)(ఎ) ఆర్టికల్ ననుసరించి తమకు వాక్‌స్వాతంత్ర్యం భావ ప్రకటనా స్వాతంత్ర్యం ఉన్నదని ఈ విషయంలో ప్రతివాదుల చర్య తమ ప్రాథమిక హక్కులకు భంగకరంగా ఉన్నదని దరఖాస్తుదారులు వాదించారు.

లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ తరఫున కోర్టులో హాజరైన అటార్నీ జనరల్ శ్రీ ఎం.సి సెటల్వాడ్ "నేడు అమలులో ఉన్న చట్ట నిబంధనల ప్రకారం "దరఖాస్తుదారులపై గైకొన్న చర్య వారి ప్రాథ

(మిగతా 3వ పేజీలో)

కటాంగా సైన్యంలో నుంచి యురోపియన్లకు ఉద్వాసన

సమితి చర్యలు: గత్యంతరం లేక షాంబే ఒప్పుకోలు

ఎలిజబెత్‌విల్, ఆగస్టు 28

కటాంగా సాయుధ దళాలలోని యురోపియన్ లందరనీ తొలగించటానికి ఐక్యరాజ్య సమితి గైకొన్న చర్యలను జంగీకరించి కటాంగా అధ్యక్షుడు మోయిసే షాంబే ప్రజలను ప్రశాంతంగా ఉండవలసినదిగా కోరుతూ ఒక సందేశం జారీ చేశాడు.

సమితి దళాలు, పిరంగి శకటాలు ఈ రోజు తెలవారేసరికి కటాంగా రాష్ట్రం అంతటా కీలక ప్రాంతాల నన్నిటిని ఆక్రమించుకున్నవి. కొందరు బిటిష్ అధికారులతో సహా యురోపియన్ అధికారులు లొంగిపోవటానికి నిరాకరించి యురోపియన్ అధికారులను నిరాయుధులు చేసినవి

మొదట్లో కొందరు బ్రిటిష్ అధికారులతో సహా యురోపియన్ అధికారులు లొంగిపోవటానికి నిరాకరిం

(మిగతా 3వ పేజీలో)

రక్షణమంత్రి శ్రీ వి. కె కృష్ణమీనన్ గత ఆదివారంనాడు సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి 12 వ వర్కిల్ కేడెట్లు విన్యాసాన్ని పరిశీలించినప్పటి దృశ్యం

పంచాంగం
మంగళవారం
29 ఆగస్టు, 1961

శ్రీ ప్లవనామ సంవత్సర దక్షిణాయణ వర్షఋతు భాద్రపద మాసం శుక్లపక్షం తిథి రాత్రి 7.54 వరకు దేవతిథి పాడ్యమి తెల్లవారు జాము 6.46 వరకూ వర్జ్యం ఉదయం 6.41 మొదలు 9 10 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు సాయంత్రం మంచి. ప్రతి నూలు నిలకడ, నూనె దినుసులు తేజి, పసుపు మిర్చి, మంచి కొబ్బరి, బెల్లం తేజి ధాన్యాలు అపరాలు నిలకడగా ఉండును.

రైతులకు:- మామూలు పనులు చూచుకొనుట మంచిది నూతన ప్రారంభములకు ప్రతికూలము.

మంచి చెడలు:- ప్రయాణాలకు దావాలు దాఖలు చేయుటకు, అధికారులతో వ్యవహరించుటకు, స్థిరాస్తి పరిషారాలకు డబ్బు లావాదేవీలకు రాజకీయాలకు మంచి దినము దండుగ ఖర్చులు మోసం జరుగవచ్చు

అదృష్ట సంఖ్యలు:- 5-9 2

ఆంధ్ర భూమి
మంగళవారం 29 ఆగస్టు, 1961

మంత్రిపై ఆరోపణలు

లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపుజీపై రాష్ట్ర విధానసభలో కాంగ్రెసు పక్ష సభ్యుడు. చేనేత పరిశ్రమ ప్రముఖుడు శ్రీ స్వగడ కోటయ్య కొన్ని ఆరోపణలు చేయగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర, హైదరాబాదు చేనేత సహకార సంఘాల నిర్వహణపై విచారణ జరిపించడానికి నిశ్చయించింది. మంత్రి శ్రీ లక్ష్మణ్ బాపుజీపై శ్రీ స్వగడ కోటయ్య చేసిన ఆరోపణలకు ఈ విచారణకు సంబంధంలేదు శ్రీ లక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు చేనేత సహకార సంఘం అధ్యక్షుడుగా ఉన్న కాలంలో జరిగిన కొన్ని పనులను ఈ కాలంలో జరిగిన కొన్ని "అవకతవకల"ను ప్రస్తావించి. ఆ లోపాలు బయటకు రాకుండా వారు ఇప్పుడు మంత్రి అధికారాన్ని వినియోగిస్తున్నారని శ్రీ కోటయ్య ఆరోపణ సారాంశం. ఈ ఆరోపణలకు మంత్రి శ్రీ లక్ష్మణ్ బాపుజీ విధానసభలోనే సమాధానం ఇచ్చారు తాము ఆ సంఘం అధ్యక్షుడుగా వున్న కాలంలో జరిగిన "అవకతవకలను కప్పిపుచ్చడానికి మంత్రిపదవిని ఉపయోగించడంలే"దని శ్రీ లక్ష్మణ్‌బాపుజీ శ్రీ కోటయ్య ఆరోపణను సూటిగా ఖండించలేదు. శ్రీ కోటయ్య పేర్కొన్న అవకతవకలు అవకతవకలు కాదని, రిజర్వు బ్యాంకువారు, ప్రత్యేక ఆడిటరు పేర్కొన్న లోపాలను సరుబాటు చేయడానికి చర్యలు తీసుకున్నారని మంత్రి శ్రీ లక్ష్మణ్ బాపుజీ ఏదరించారు.

ఆంధ్ర, హైదరాబాదు చేనేత సహకార సంఘాలపై విచారణ_ఈ విచారణ హైదరాబాదు సంఘంపై గాదని ఒక వివరణ వెలువడింది. ఎలా జరిగినా, ఆ విచారణ పర్యవసానం ఏమైనా, మంత్రిపై విధానసభలో చేయబడిన ఆరోపణల విషయమై ముఖ్యమంత్రి ఇంతవరకూ చర్య తీసుకున్నట్టు కన్పించదు. శ్రీ కోటయ్య ఆరోపణలు నిర్హేతుకము. నిరాధారము లైనవే కావచ్చును. ఆ విషయాన్ని నిరూపించవలసిన బాధ్యత మంత్రి లక్ష్మణ్ మీదా, ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మీదా వుంది. ఈ విచారణ అంతా పూర్తి అయ్యేవరకూ శ్రీ కోటయ్య ఆరోపణలు నిరాధారమని నిరూపణ అయ్యేవరకూ ముఖ్యమంత్రి లఘు పరిశ్రమల శాఖను నిర్వహించితే విచారణ నిరాక్షేపణీయంగా వుండేది. పంజాబ్‌లో ఇదేవిధమైన పరిస్థితి ఏర్పడగా, ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాగ్ ఏమంత్రిపైవిచారణ జరుగవలసి వుండెనో ఆ మంత్రి నిర్వహిస్తున్నశాఖను వారే స్వయంగా నిర్వహించారు. శ్రీ సంజీవయ్యకూడా ఆ పద్ధతిని అవలంబించి యుండవచ్చును.

రాష్ట్ర విధానసభలో మంత్రులపై కాంగ్రెసు పక్ష సభ్యులే ఆరోపణలు చేయడం ఇదే ప్రథమంగాదు. ఇదివరలో శ్రీ జగన్నాథరాజు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అలూరి సత్యనారాయణ రావుమీదా, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యమీదా ఆరోపణలు చేశారు. అయితే అంతటిప్పుడే శ్రీ జగన్నాథరాజు ఆరోపణలకు సహేతుకంగా శ్రీ అలూరి సత్యనారాయణరాజు, శ్రీ సుబ్బారెడ్డి ఆరోపణలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పి చేయడంవల్ల విచారణావసరంగాని అవకాశంగాని లేకుండా పోయింది. శ్రీ లక్ష్మణ్ బాపుజీపై చేయబడిన ప్రధానమైన ఆరోపణ నిర్హేతుకమని నిరూపణ కావలసి వున్నందువల్ల, లఘు పరిశ్రమల మంత్రి చర్యలకు ఇతర మంత్రులు ఎవ్వరూ బాధ్యత వహించనందువల్ల ముఖ్యమంత్రి స్వయంగా పరిస్థితులన్నింటినీ విచారించి, తమ మంత్రివర్గం ప్రతిష్ఠను నిలుపుకునేందుకైనా చర్యలు తీసుకొనవలసి వుంటుంది. అసలు మంత్రి శ్రీ లక్ష్మణ్‌బాపుజీయే బిచ్చికంగా లఘు పరిశ్రమల శాఖపై అధ్యర్యాన్ని ఈ విచారణ పూర్తి అయ్యేవరకూ వదులుకునివుంటే ఎంతో గౌరవంగావుండేది. లఘు పరిశ్రమలశాఖను వీరినుంచి తప్పించడం ఎంత అవసరమో చేనేత సహకార సంఘాలు రెంటిమీదా గాక, ఒక్క ఆంధ్ర చేనేత సహకార సంఘంమీదనే విచారణ జరగాలనే ఉత్తరువు వల్లనే స్పష్టమౌతున్నది. లఘుపరిశ్రమల మంత్రిగా వీరే ఇదివరలో రెండు రాష్ట్రీయ సంఘాలమీదా విచారణ జరిపించనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు విచారణను ఒక్క ఆంధ్ర సంఘానికి మాత్రమే పరిమితం చేయడం విపరీతంగా వుంది. ముఖ్యమంత్రి ఈ వ్యవహారం విషయంలో తాపీగా ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలియదు. వారు కాలయాపన చేయక ఈ వివాదపరిష్కారానికి చర్య తీసుకోవలసి వుంటుంది. మంత్రి శ్రీ లక్ష్మణ్‌బాపుజీ నిజాయితీ నిరూపణ మంత్రి వర్గ ప్రతిష్ఠ రక్షణకు అత్యంతావశ్యకము.

తిరుపతి, ఆగస్టు 28

చిత్తూరు శ్రీ సుందర వినాయక స్వామి దేవాలయంలో సంపూర్ణ మహాభారత కాలక్షేపం యేర్పాటు చేయబడింది శ్రీ తెలప్రోలు మునుస్వామి భాగవతులు మహాభారతం పంచమ వేదమని మొదటి పద్యాన్ని బడిండీ వివరించి స్వాగతం చెప్పారు.

భారతదేశంలో కార్మికవిద్య

(ఎమ్. జి. రామచందర్)

ఆంధ్రప్రదేశ్‌లో కార్మికవిద్య విస్తరణ

కార్మిక విద్యాకేంద్రాన్ని హైదరాబాదులో 1959 ఏప్రిల్ 24న ప్రారంభించడంతో ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక విద్యా పథకం అమలు ప్రారంభమయింది అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ పథకం అమలు బాధ్యతను ప్రాంతీయ కేంద్ర సంఘానికి అప్పగించారు. ఈ ప్రాంతీయ కేంద్రీయ సంఘానికి లేబర్ కమిషనర్ అధ్యక్షుడు, ప్రాంతీయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కార్యదర్శి ఈ పథకం అమలుకు అరుగు టీచర్ అడ్మినిస్ట్రేటర్‌లను నియమించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 41 కేంద్రాలు నిర్వహింపబడుతున్నాయి గ్రామీణ ప్రాంతాలలో 8 పట్టణ ప్రాంతాలలో 33 కేంద్రాలు నిర్వహింప బడుతున్నాయి ప్రధాన కేంద్రంలో ఇంతవరకూ 131 మంది వర్కర్ టీచర్లకు శిక్షణ ఇచ్చారు వివిధ పరిశ్రమలకు చెందిన 627 మంది కార్మికులు ప్రాథమిక శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందారు

శిక్షణ సౌకర్యాలు

ప్రాంతీయ కేంద్రంలో నిర్వహింపబడే వర్కర్ టీచర్ శిక్షణ తరగతులలో పాలొనే కార్మికులకు వారు పనిచేసే పరిశ్రమల యజమానులు పూర్తి జీతాన్ని భత్యాలను (శిక్షణపొందే కాలంలో కూడా) ఇస్తారు వారు డ్యూటీపైన వున్నటుగానే పరిగణిస్తారు.

(1) కార్మికులు కేంద్రానికి 5 మైళ్ళ దూరంలో వుంటే వారికి ప్రయాణం ఖర్చులను కూడా కేంద్రం ఇస్తుంది

(2) జిల్లాల నుంచి వచ్చే కార్మికులకు రాను పోను రైలు ఖర్చులను ఇస్తారు.

(3) పారిశ్రామిక కేంద్రాలను తదితర ప్రయోజనకర, అనకర ప్రదేశాలను సందర్శించడానికి కార్మికులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

(4) కేంద్రం నిర్వహించే అఖిల భారత వైజ్ఞానిక యాత్రలో పాలొనే కార్మికులకయ్యే ఖర్చులలో 75 శాతం ఖర్చులు కేంద్రం భరిస్తుంది

ప్రధాన శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారిని ప్రాథమిక శిక్షణ కేంద్రాలలో పనిచేసే నిమిత్తం వర్కర్ - టీచర్‌లుగా నియమించినప్పుడు వారికి నెల నెలా రు. 25లు గౌరవవేతనం ఇస్తారు.

శిక్షణ తరగతులు నిర్వహింపబడే ప్రతి "టరంలో ప్రధాన కేంద్రంలో 35 మందికి ప్రాథమిక కేంద్రాలలో 20 లేక 25 మందికి శిక్షణ ఇస్తారు.

ప్రాథమిక కేంద్రాలలో శిక్షణ పొందేవారికి కల్పించే కొన్ని సౌకర్యాలు.

1. ప్రాథమిక కేంద్రంకు ఒకభవనాన్ని ప్రాంతీయ కేంద్రమే సమకూరుస్తుంది. అందుకయ్యే అద్దెఖర్చులను భరిస్తుంది.

2. చదువుకునే, వ్రాసుకునే వస్తువులను ప్రధాన కేంద్రం ఉచితంగా సరఫరా చేస్తుంది.

3 పారిశ్రామిక కేంద్రాలను సందర్శించడానికి కార్మికులు వారం వారం జరిపే యాత్రల ఖర్చులను (ఒక్కొక్క కార్మికునికి ఒక్కొక్క రూపాయి మించకుండా) ప్రాంతీయ కేంద్రం భరిస్తుంది.

(4) చలనచిత్రప్రదర్శనాలు మున్నగు సౌకర్యాలను ప్రాంతీయ కేంద్రం కల్పిస్తుంది.

ప్రధాన కేంద్రంలోనూ, ప్రాథమిక కేంద్రాలలోనూ శిక్షణ పొందే వారికి లిఖిత, మౌఖిక పరీక్షలను నిర్వహించి 75 శాతం అటెండెన్సు కలిగి పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారికి యోగ్యతా పత్రాలను బహూకరిస్తారు.

ప్రధాన కేంద్రం, ప్రాథమిక కేంద్రాలలో నిర్వహింపబడే శిక్షణ తరగతుల సిలబస్‌లో స్వల్ప తేడాలుంటాయి. బోధనాపద్ధతులలో కూడా వ్యత్యాసం వుంటుంది సిలబస్‌లో లేకపోయినా ప్రవీణుల ప్రత్యేక ప్రసంగాలను ప్రధాన కేంద్రంలోనూ, ప్రాథమిక కేంద్రంలోనూ ఏర్పాటు చేస్తారు.

ప్రాథమిక కేంద్రాలలో చర్చాగోష్ఠులకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ప్రాథమిక కేంద్రాలలోని బోధనాపద్ధతి ఇది పరీక్షలు సమాధానాల రూపంలో బోధిస్తారు. ట్రేడ్‌యూనియన్‌లకు సంబంధించిన వివిధాంశాలను గురించి తెలుసుకోవడానికి ప్రాథమిక కేంద్రాల శిక్షణ పొందేవారికి అనేక సౌకర్యాలు కల్పిస్తారు.

కార్మికులు కాని, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు కూడా రీజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అధ్వర్యంలో శిక్షణను ఇచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి ప్రధాన కేంద్రంలోనూ, ప్రాథమిక కేంద్రంలోనూ శిక్షణ పొందినవారి సంఖ్యను ఏర్పాటు చేసే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.

"బ్రదర్‌హుడ్" త్రైమాసిక పత్రిక

హైదరాబాదులోని కార్మిక విద్యా కేంద్రం వారు "బ్రదర్‌హుడ్" అనే త్రైమాసిక పత్రికను ప్రచురిస్తున్నారు. గతంలోనూ, ఇప్పుడూ శిక్షణ పొందిన వారికి ఉపయోగపడేలా పత్రిక ప్రచురణ జరుగుతున్నది.

ఈపత్రికలో-శిక్షణకేంద్రాలకార్యకలాపాలను గురించిన వివరాలు వుంటాయి.

తమతమ అభిప్రాయాలను క్రమపద్ధతిన వెలువరించడానికి ఈ పత్రిక శిక్షణపొందేవారికి వీలును కల్పిస్తుంది.

కార్మికులలో సోదరభావాలను పెంపొందించడానికి ఈ పత్రిక కృషి చేస్తుంది.

(ఇంకావుంది)

దేశమంతటా మద్యనిషేధం

రాష్ట్రాలకు వచ్చేనష్టాన్ని కేంద్రం భరించగలదు

న్యూఢిల్లీ ఆగస్టు 28

తృతీయ ప్రణాళికలో మద్యనిషేధాన్ని అన్ని రాష్ట్రాలలోను అమలుచేయాలనీ, ఇలా చేసినందువల రాష్ట్రాలకు వచ్చేనష్టాన్ని కేంద్ర ప్రభుత్వమూ, ప్రణాళిక సంఘము భరించగలవనీ రాష్ట్రాలకు ఇదివరకే తెలిపినట్లు ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ చెల్లడించారు.

అఖిలభారత మద్యనిషేధ సభ సందర్భంలో ఏర్పాటుచేసిన మద్యనిషేధ ప్రదర్శనానికి శ్రీ శ్రీమన్నారాయణ్ మొన్న ప్రారంభోత్సవంచేస్తూ. యీ విషయాన్ని చెల్లడించారు.

దేశమంతటా మద్యనిషేధాన్ని అమలుచేసినేకాని, ఒకరాష్ట్రంనుంచి మరొకరాష్ట్రానికి జరిగే దొంగరవాణాలను అరికట్టడానికి సాధ్యంకాదని కూడా అయన అన్నారు.

బధిరాంధ సంక్షేమం

హైదరాబాదు, ఆగస్టు 28

భౌతికంగా నిస్సహాయులుగా ఉన్నవారికి సంఘంలో స్థానంకల్పించడమే బధిరాంధుల పాలిట కనిపెడుతున్న సంఘ ఉద్దేశమని అరికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న యీ సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

సస్పష్టస్థితిలో ఉన్న బధిరాంధులకు సహాయపడి వారికి సంఘంలో స్థానం కల్పించడం సంఘంయొక్క బాధ్యత అన్నారు.

శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు ఈ సంఘానికి మొదటి అధ్యక్షుడు గూడా వీరే.

ఆంధ్రప్రదేశ్‌లోనే 20 వేలమంది బధిరాంధులు ఉన్నారనీ. ఇంతవరకు ఇలాంటిసంఘం ఉద్భవించనే లేదనీ, ఇదే ప్రథమమనీ శ్రీ కాళేశ్వరరావు తన ప్రసంగంలో అన్నారు ప్రభుత్వ సహకారంతోను, ప్రజల సహాయంతోను యీ సంఘం విశేష కృషి చేయగలదని అయ అశించారు.

భౌతికంగా వీరు నిస్సహాయులైనా భారతదేశ పౌరులుగా వారికి అందరితోబాటు విద్యారంగంలోనేకాకుండా అన్ని రంగాలలోను సమాన అవకాశాలున్నాయని శ్రీ గోపాలరావు లక్ష్మీబాయి ప్రసంగిస్తూ అన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ అవుల సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

స్త్రీపురుషులమధ్య సహకారం

నగరిసమితి శిక్షణ శిబిరంలో ప్రసంగాలు

తిరుపతి ఆగస్టు 28

నగరి పంచాయతీ సమితి అధ్వర్యాన వరమేశ్వర మంగళం గ్రామంలో రెండు రోజులు మహిళాగ్రామ సహాయకుల శిక్షణ శిబిరం యేర్పాటు చేయబడింది.

ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. కృష్ణస్వామి రాజు ప్రారంభోత్సవం చేస్తూ వేదకాలంనుండి మహిళలు బలపరాక్రమాలో, శిలంలో పేరొందిన భారతనియా, సంఘజీవితానికి ఆదర్శవంతంగా ప్రవర్తించాలనియు పిలుపునిచ్చారు.

సుమారు 200 మంది ప్రతినిధులు పాలొన్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరాజు, అధ్యక్షత వహిస్తూ, గ్రామాల్లో ఆర్థిక, సాంఘిక సంస్కరణకు స్త్రీలు దోహదం నైతిక చేయాలన్నారు.

చిత్తూరు జిల్లా పౌరసంబంధాల శాఖోద్యోగి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి మాట్లాడుతూ స్త్రీలను అన్నివిధాలా సమృద్ధితో చూస్తూ, సంఘజీవితం ఆనందంగా సాగేందుకు పురుషులు స్త్రీల సహకారాన్ని పొందాలన్నారు.

జిల్లా పౌరుపు ఉద్యోగి శ్రీ వి. రామిరెడ్డి పౌరుపు విశిష్టతను గూర్చి వివరించి కుటుంబ శ్రేయస్సు దృష్ట్యా మహిళలు పౌరుపరిజ్ఞానాన్నిపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ డి వీరాస్వామినాయుడు స్వాగతం చెప్పారు.

సమితి సభ్యురాలు, శ్రీమతి పి. శారదమ్మ శ్రీ విద్యాప్రాముఖ్యాన్ని వివరించారు.

రెండవరోజు బ్లాకు అభివృద్ధి ఉద్యోగి శ్రీ డి కృష్ణమూర్తి, డాక్టరు ఎం సుబ్బరంగయ్య శెట్టి, టి. సుబ్రమణ్యం, బి లక్ష్మీనారాయణ పి. నారాయణస్వామి, సి. మల్లికార్జునరావు, డి. రామచంద్రరాజు, కె సాధుపాల్ ప్రభృతులు మాట్లాడారు.

కుమారి కే.వి. సరోజిని, వందన సమర్పణ చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన వస్తుప్రదర్శనశాల ఏర్పాటు చేయబడింది.

నెల్లూరు, ఆగస్టు 28

శ్రీ మరుపూడు కోదండ రామరెడ్డి కృత "మంజీరగాథ" కృతి సమర్పణోత్సవం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతను నెల్లూరు వర్తమాన సమాజంలో సెప్టెంబరు 3 న జరుగుతుంది పూతలపట్టు శ్రీ రాములు రెడ్డి, హనుమజ్జానకి రామశర్మ ఉపన్యసిస్తారు.

శాస్త్రీయ దృక్పథంతో సమస్యల పరిష్కారం

పార్లమెంటరీ శాస్త్రీయ విజ్ఞాన సంఘ సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

"మన దేశసమస్యలను కాని, అంతర్జాతీయ సమస్యలనుగాని పరిష్కరించవలసి వచ్చినప్పుడు శాస్త్రీయ దృక్పథాన్ని ఆలోచనా ధోరణిని అవలంబించడం అవసరం" అని ప్రధాని శ్రీ నెహ్రూ భారతీయ పార్లమెంటరీ, శాస్త్రీయ విజ్ఞాన సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబిస్తేనే జాతీయ సమైక్యతను సాధించడం సాధ్యం అవుతుందని అయన అన్నారు.

మన జీవన పరిధిలోనూ ఆలోచనా ధోరణులలోనూ వున్న వెనుకబడినతనమే శాస్త్రీయ పరిజ్ఞానలోపమే కుల, భాషాతత్వాలు ప్రబలడానికి కారణమని ప్రధాని అన్నారు. కులవ్యవస్థ భారతదేశానికి ఎంతో అనర్థాన్ని తెచ్చిపెట్టిందని ఈ దురాచారాన్ని రూపుమాపుతేనే కాని భారతదేశం పురోగమించదని అయన స్పష్టీకరించారు.

శాస్త్రీయ విజ్ఞానంవల్ల అసక్తి కలుగచ్చే వాతావరణాన్ని దేశంలో నెలకొల్పాలని శాస్త్రీయ విజ్ఞాన ప్రమాణాలను అభివృద్ధిపరచడానికి ప్రముఖ శాస్త్రజ్ఞులు పూనుకోవాలనీ అన్నారు. అటి వాతావరణ కల్పన అవసరం ప్రస్తుతం ఎంతైనా వున్నదన్నారు. ప్రభుత్వశాఖలలో పని చేస్తున్న ఇంజనీర్లు సాంకేతికులు అస్తమాడూ ఆఫీసు పనులలోనే మునిగి తేలక పొలాలల్లోకూడా పని చేస్తూ వుండాలని శ్రీ నెహ్రూ సూచించారు.

గోవా డయ్యూ డామన్‌లలో రక్షణ చర్యలు

బొంబాయి, ఆగస్టు 28

గోవా, డయ్యూ, డామన్‌లలోని పోర్చుగీసుపాలన అస్తిపాదుకును రక్షించేందుకు పోర్చుగీసుఅధికారులు రక్షణ చర్యలు తీసుకొంటున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

విదేశాంగవిధానంపై పార్లమెంటులో జరిగిన చర్చలలో మాట్లాడుతూ నెహ్రూ గోవా విధానాన్ని పునః పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నదని. అవసరమైతే అక్కడికి సైన్యాలను కూడా పంపవలసి ఉంటుందనీ అన్నారు.

రాజప్రతినిధిగా వీరవిక్రమ్‌షాదేవ్

రాజు మహేంద్ర చే నియామకం

భాట్మండు, ఆగస్టు 28

తట్స్థ దేశాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే నిమిత్తం నేపాల్ రాజు మహేంద్ర నేడిక్కడ నుంచి వయనమై బెల్‌గ్రేడుకు వెళ్ళారు. వెళ్ళేముందు తన రెండవ సోదరుడు విస్వ హిమాలయా వీరవిక్రమ్ షాదేవ్‌ను రాజ ప్రతినిధిగా నియమించారు. తాను లేని సమయంలో మంత్రులూ, ప్రజలు దేశంలో శాంతి భద్రతలను సంరక్షిస్తారని తాను సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని రాజు మహేంద్ర ఒక ప్రకటన చేస్తూ అన్నారు:

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సమితి

రూపొందాలని హంగేరీ, ఇండొనేషియాల సూచన

వియన్నా, ఆగస్టు 28

నేటి ప్రపంచ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా. ప్రస్తుత ఐక్యరాజ్య సమితి అంతగా ఉపకరించడన హంగేరీ ఇండొనేషియా ప్రభుత్వాలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నట్లు హంగేరీ వారా సంస్థ ప్రకటించింది

ఇటీవల హంగేరీ ప్రధాని ఇండొనేషియాను సందర్శించిన సమయాన ప్రకటన వెలువడింది ఇండొనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో. హంగేరి ప్రధాని డాకర్ ఫెరెన్ ముస్నిక్ కలిసి రెండు దేశాల మధ్య సహకార మిత్రత్వ ఒడంబడికను చేసుకొన్నారు.

కొండా లక్ష్మణ్ భవిష్యత్తు

శ్రీ పళ్ళంరాజు హెచ్చరిక

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

తెనాలి ఆగస్టు 28

రానున్న ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ ప్రతిష్ఠ పడిపోకుండా ఉండడానికి ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తనపై వచ్చిన ఆరోపణలను పరిశీలించుకొని త్వరలోనే ఒక నిర్ణయానికి రావడం అవసరం అని ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పళ్ళం రాజు కోరినట్లు తెలుస్తున్నది

ఈ విషయమై భారత ప్రధాని నెహ్రూ సంజీవయ్యకు వ్రాసిన లేఖ సంగతి కూడా అయన ఉటంకించారు

ఆదిలాబాద్ జిల్లాలో కమ్యూనిస్టు దుష్ప్రచారం

కాంగ్రెస్ ఖండన

హైదరాబాద్, ఆగస్టు 28

కాంగ్రెసు వాదులు తమపేర కొన్నిభూములను నమోదు చేయించుకుని పట్టాలు పొందుతున్నారని బెల్లంపల్లి కమ్యూనిస్టు పార్టీవారు చేసే ప్రచారం శుద్ధ అబద్ధమనీ రానున్న ఎన్నికల కోసం చేసే ఎత్తుగడ అనీ ఆదిలాబాద్. అసిఫాబాద్ కాంగ్రెస్ ప్రముఖులు ఖండిస్తున్నారు.

అజిత్ నగర్‌లో రోడ్లు, నీటి సౌకర్యాలు

ఎజయవాడ, ఆగస్టు 28

అజిత్ నగర్‌లో కంకర రోడు వేయాలనీ, మంచినీటి సదుపాయం వైద్య సదుపాయం కలిపించాలనీ, ఈ ప్రాంతంలో నివసించే పౌరులు పురపాలక సంఘ కమిషనరుకు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్లన్నీ జలమయమై బురదగా ఉంది ఇక్కడ నివశించే కుటుంబాలకు మంచినీటి సౌకర్యం అభించటం లేదు.

తనకు వీలైనంత వరకు సహాయం చేస్తానని ఈ కాలనీకి ఇంతవరకు కావలసిన ధనం మంజూరు కాలేదని కమిషనరు అన్నారు.

జనవాణి

నిజామాబాద్‌లో ఆక్రాయ్ పన్ను

అయ్యా,

భారతదేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వంతో పంచాయతీరాజ్యం కూడా ఏర్పడుతున్నదని ఎంతో సంతోషించిన ప్రజలకు ప్రభుత్వ చర్యలతో పాటు, స్థానికసంస్థల చర్యలుకూడా విచారాన్ని కలిగిస్తున్నాయి

నేతిబీరకాయలో నేయివత్తుగానూ ధర్మానుపత్రులలో ధర్మంవత్తుగానూ ఈ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నది. ఈ స్వామ్యంలో ప్రజల ప్రమేయమేమీ ఉండడంలేదు దీనిని ప్రజాస్వామ్యమనడం కంటె నాయకస్వామ్య మనడమే ఉచితంగా కనిపిస్తున్నది మంత్రులపై శాసనసభలో ఆరోపణలు వస్తే విచారణలు జరుగవు. విచారణ చేసి ప్రదేశ్ న్యాయస్థానం మంత్రి చర్యను దోషంగా ప్రకటించినా ఆ మంత్రి తన పీఠాన్ని వదిలిపెట్టడు. ఈ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటే వారికి మేము తీసిపోతామా అన్నట్టు మా నిజామాబాదు పురపాలకసంఘం వారు ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా, వ్యాపారసంఘాల అభ్యర్థనను మన్నించకుండా ఆక్రాయ్ పన్ను విధానాన్ని పొడిగించడానికే తీర్మానించారు. ప్రజల అభిప్రాయానికి ఏమీ విలువ నివ్వకపోవడమేనా ప్రజాస్వామ్యానికి పంచాయతీ రాజ్యానికి అర్థం.

నిజామాబాద్ పాలకసంఘం ఇప్పటికైనా ప్రజాభిమతాన్ని గమనించి ఆక్రాయ్ సుంకం తొలగించిన నాడు ఏ విధమైన ఆందోళనలకూ అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను.

నిజామాబాద్ తుంగా లింగయ్య

ఉగాండాలో ఇందిరాగాంధి

కంపాలా (ఉగాండా), ఆగస్టు 28

లుగాజిలో భారతీయుల అధీనంలోవున్న చెరకు తోటలను నిన్న శ్రీమతి ఇందిరాగాంధి సందర్శించారు. ఉగాండాలో ఉత్పత్తిఅయ్యే చెరకులో అధిక భాగం ఇక్కడే ఉత్పత్తి అవుతుంది

మధ్యాహ్నం ఎంబిబి విమానాశ్రయం నుంచి ఒక విమానంలో బయులుదేరి ముర్చిసన్ జలపాతాలకు చేరువనే వున్న జంతు ప్రదర్శనశాలను శ్రీమతి ఇందిరా చూశారు. ఆమె వెంట భారతీయ హైకమిషనర్ శ్రీ బి జి. బహదూర్ సింగ్ కూడా వున్నారు

పోలీసు స్టేషన్‌లో దొంగమరణం

దర్యాప్తు జరుగుతున్నదట

నిజామాబాద్, ఆగస్టు 28

ఇందల్వాయ్ బస్సుస్టాండులో యెల్లడు. రాము అనే ఇద్దరు లంబాడీలను దొంగలుగా అనుమానించి అక్కడివారు పట్టుకొని గట్టిగాకొట్టి దిమ్మపల్లి పోలీసులకు అప్పగించారు.

విచారణకోసం పోలీసువారిని నిర్బంధంలో ఉంచారు. వారిలో యెల్లడి ఆరోగ్యం సరిగా లేనందున మరునాడు విడిచిపెట్టారు.

విడిచిపెట్టిన కొద్ది క్షణాలకే యెల్లడు మరణించాడు. ఈ విషయం తక్షణం పోలీసు సూపరింటెండెంటుకు విర్నాడుపోశారు. శవ పంచాయతీ అనంతరం ఈ విషయమై దర్యాప్తు జరుగుతున్నది.

విమానం కూలి 30 మందికి గాయాలు

పెన్సిల్వేనియా, ఆగస్టు 28

నావికాదళానికి చెందిన ఒక జెట్ రక్షణ విమానం నిన్న నిక్కడకూలిపోయింది. డిపార్టుమెంటల్ అంగడిపైన పడటంతో ఆ అంగడిలో పనుకులు కొంటున్నవారికి అనేకమందికి గాయాలు తగిలాయి. 30 మంది క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చారు. అంగడిలో అనేక భాగాలకు నిప్పంటుకొంది

ఆసుపత్రిలో చేరిన క్షతగాత్రులలో ఏ ఒక్కరి పరిస్థితి విషమంగా లేదని ఆసుపత్రి అధికారులు ప్రకటించారు.

ఎవ్వరూ మరణించినట్టు తమకింకనూ సమాచారం అందలేదని వైమానికుడు సజీవంగా వున్నాడో తెలియదనీ పోలీసులు ప్రకటించారు.

ప్రజలు గుగూడి వుండటం వలన కార్లురహదారులపైనవే వుండిపోవడంవలన తాము ప్రమాద స్థలానికి వెళ్ళడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని పోలీసులు వివరించారు.

ఆకాశవాణి

బుధవారం
30-8-61

హైదరాబాదు-ఎ
405.4 మీ (740 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7.15 కె ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి 7.45 సంగీత శిక్షణ 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్తానీ సంగీత శిక్షణ 8.45 ప్రసార సమాప్తి.
మ॥ 11.40 ఉన్నత పాఠశాలకు 12.10 ఉన్నత పాఠశాలలకు ఉరూ12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.30 బాపూరావ్ 1.50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాద్ బి పరి 2.10 ఉర్దూలో వారలు 2.20 హైదరాబాద్ బి పరి 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూ సంబంధిక కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 అదావ్ ప్రదావ్ 7.30 శ్రోతలుకోరిన పాటలు 8.00 వ్రణయ స

ప్రగడకోటయ్య ఆరోపణలపై ఎ. ఐ. సి. సి. పరిశీలన

శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌పై కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య గత విధాన సభ సమావేశంలో చేసిన ఆరోపణల విషయం అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి అధికారికంగా యింత వరకు తెలియజేయటం జరగలేదని, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగాని ముఖ్యమంత్రిగాని చొరవ తీసుకుని యీ విషయాన్ని తమకు తెలియజేయ లేదని శ్రీ రెడ్డి వివరించారు. ఏది ఎట్లావున్నా అఖిలభారత కాంగ్రెస్ ఈ విషయాన్ని పరిశీలించి దనీ, శ్రీయుతులు లక్ష్మణ్, కోటయ్యలు తమ్ము యిక్కడే కలుసుకున్నారని శ్రీ రెడ్డి తెల్పారు.

ఇలాటి దుస్సంఘటన సంభవించిన తరవాత గూడా ప్రజలదగ్గరికి ఓట్లకోసం పోవటం సంభవించనున్నదిగదా, అని ఒక విలేఖరి ప్రశ్నించగా "అదేమో బలహీనత అని రెడ్డి అన్నారు.

రాష్ట్ర పార్టీ వాయకుడు ఈ ఆరోపణల సంధర్భంగా యేమైనా వర్య తీసుకొంటాడో, లేదో. అనలు అవర్య వముచితమ పనో కాదో అఖిల భారత కాంగ్రెసు సంఘం పరిశీలిస్తుందని శ్రీ రెడ్డి తెలియజేశారు

బహిరంగంగా పరస్పర ఆరోపణలు తగవు

పార్టీ సమావేశాల్లో తప్ప కాంగ్రెస్ వారు బహిరంగంగా యిలాటి ఆరోపణలు చేసుకోవటంతగదని. యిలాటి విభేదాలు పొడమావకుండా నుండేందుకు పార్టీ సమావేశాలు తరచూ జరగేటట్లు వుంటాయని శ్రీ రెడ్డి అన్నారు. ఇలాటివి సంభవిస్తాయనే తాము పోటీకు కావటానికి అవకాశం లేకపోయినా గూడా ప్రధాని నెహ్రూ తరచూపార్టీ సమావేశాలు జరగాలని పట్టుదలచేస్తుంటారని శ్రీ రెడ్డి వెల్లడించారు.

కాంగ్రెస్ సంస్థలో కఠినమైన క్రమశిక్షణ విధానం అమలులోలేదని కఠినత వహించటం పట్ల తమకు నమ్మకం లేదని. పరిస్థితులు వక్రించి విషమిస్తే తప్ప ఎవ్వరినీ పార్టీనించి తొలగించటం తమ విధానం కాదని, శ్రీ రెడ్డి తెలియజేశారు

ఆరోపణలు రుజువైతే తప్ప ఎవ్వరినీ తొలగించం

"ఆరోపణలు నిజమైనవిగా నిర్ధారించబడి పార్టీ నమ్మకతే తప్ప ఎవ్వరినీ తొలగించటం జరగదనీ ప్రస్తుతం జరిగిన ఆరోపణలు ఛాయామాత్రాలని తమకు తోచినవనీ. యింకా లోతుగా విచారించ వలసిన అవసరమున్నదని శ్రీ రెడ్డి వివరించారు

ఎవరైనా తప్పుచేసిన వ్యక్తి కాంగ్రెస్‌లో వుండటం సంభవిస్తే, అతడికి పార్టీ టిక్కెట్ తిరస్కరించటమే గాకుండా పార్టీనుండి బహిష్కరించటం గూడా జరిగి తీరుతుందని శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరించారు.

ఫ్లాష్ ప్రచురణల సంపాదకుని అరెస్టు

జామీనుపై విడుదల చేయమని న్యాయస్థాన ఉత్తర్వు

హైదరాబాద్ ఆగస్టు 28

'ఫ్లాష్' ప్రచురణల సంపాదకుడు శ్రీ ఇ వి పద్మనాభన్‌ను ఇన్‌స్పెక్టర్ మొయినుద్దీన్ నేడు జామీను ఇవ్వటానికి వీలులేని వారంటుపై అరెస్టుచేసి. 6 వ నగర మాజిస్ట్రేట్ న్యాయస్థానంలో శ్రీమతి మంగళాంబ పద పోజరు పరచారు.

ప్రేలుడు పదార్థాల చట్టం సెక్షన్ 5 క్రింద అతనిపై నేరం ఆరోపించటం జరిగింది.

జామీనుపై అతనిని విడుదల చేయమని మాజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

శ్రీ పద్మనాభం కథనం ప్రకారం తాము అవినీతిని బయల్పరచే రచనలు సాగించటం యిష్టంలేని ఎనిమిదిమంది వ్యక్తులు తమ్ము అంతమొందించటానికి బాంబును పార్సిల్ చేసి పంపగా, గత 18 న అది ప్రేలిందిగాని, తమకేమీ గాయాలు తగలలేదని వివరించారు.

కాని పోలీసులు అనేక విధాలుగా దర్యాప్తుచేసి శ్రీ పద్మనాభం తనంతటతాను బాంబును యింట్లో వుంచుకున్నాడని- తెలియజేసి మాజిస్ట్రేట్ అనుమతిపై అతడ్ని అరెస్టు చేశారు.

శ్రీ కరాంజియా రిట్ పిటిషన్ త్రోసివేత

1వ పేజీ తరువాయి

మిక హక్కులకు భంగం కలిగించటంలేదు గనుక ఈ ఒక్క ప్రధానమైన కారణాన్నే పురస్కరించుకొని చూచినప్పుడు రాజ్యాంగం 226 ఆర్టికల్ క్రింద ఈ దరఖాస్తును తీసుకొని సుప్రీంకోర్టుకు వచ్చే అధికారం వారికి లేదని వాదించారు

శ్రీ కరాంజియాకు సభాపతి ఆదేశం

న్యూఢిల్లీ ఆగస్టు 28

సభా హక్కులకు భంగం కలిగించిన నేరానికి గాను మందలింపును పొందటానికి మొదట ఆదేశించిన విధంగా రేపే (ఆగస్టు 29 వతేదీ) సభముందు హాజర్ కావలసినదిగా "బ్రిట్జ్" పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్ కె కరాంజియాను లోకసభ నేడు ఆదేశించినది

ఈ విషయంలో సుప్రీం కోర్టులో తాను రిట్ దరఖాస్తు పెట్టుకొన బోతున్న కారణంగా తనకు గడువు 15 రోజులు పొడిగించాలని శ్రీ కరాంజియా చేసుకొన్న విజ్ఞప్తిని త్రోసివేసిన తర్వాత లోకసభపై నిరయాన్ని కొనసాగిస్తున్నది.

సుప్రీంకోర్టు శ్రీ కరాంజియా రిట్ దరఖాస్తును త్రోసివేసినది గనుక ఇక గడువు పొడిగించ హేతుబద్ధమైన కారణమేమీ లేదని స్పీకర్ అన్నారు

స్పీకర్ జారీచేసిన ఆదేశం మేరకు శ్రీ కరాంజియా ఆగస్టు 29 వ తేదీ మధ్యాహ్నం 12 15 గంటలకు లోకసభముందు హాజరు కావలసి ఉంటుంది.

సభా హక్కులకు భంగం కలిగించిన నేరానికి లోకసభ ముందు హాజరై ఈ విధంగా మందలింపును పొందిన మొదటి జర్నలిస్టు శ్రీకరాంజియాయే రక్షణశాఖ వద్దుపై లోకసభ చర్చ సమయంలో అవార్య కృవలానీ ప్రవర్తన గురించి గత ఏప్రిల్ 15 వ తేదీ బ్లిట్జ్ సంచికలో శ్రీకరాంజియా వ్రాసిన ఒక వ్యాసాన్ని పురస్కరించుకొని ఈ హక్కుల సమస్య ఉద్భవించినది.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె టి కె. తంగమణి ప్రొఫసర్ హీరెన్ ముఖర్జీ శ్రీ కరాంజియా దరఖాస్తును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అధికార నకలు అందేవరకు—ఒకటి రెండు రోజులదాకా ఈ వ్యవహారాన్ని నిలిపి ఉంచేటట్టువేయటానికి విఫల ప్రయత్నం చేశారు

ప్రెస్‌ట్రస్ ఆఫ్ ఇండియా అ వార్తను ఇదివరకే దేశం నలుమూలలకు పంపినది గనుక నిలిపిఉంచ వలసిన అవసరం లేదని సభాపతి అన్నారు. అదిగాక సుప్రీంకోర్టుతీర్పు ఇచ్చిన సమయంలో లోకసభ అధికారులు అక్కడ ఉన్నారని, వారు తనకు తీర్పు గురించి తెలిపారని కూడా సభాపతి అన్నారు.

బ్యాంకింగ్ కంపెనీల చట్టం 34 వ సెక్షన్

రాజ్యాంగ బద్ధమైనదేనని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

కొన్ని రిజర్వ్‌నిధుల మొత్తాలనూ మొండి వి. అమమానాస్పదమైన బాకీల మొత్తాలను వెల్లడించాలని బ్యాంకులను నిర్బంధ పెటరాదని విధిస్తున్న బ్యాంకింగ్ కంపెనీల చటం 34 వ సెక్షన్ చెల్లుతుందంటూ బొంబాయిలోని జాతీయ పారిశ్రామిక (బ్యాంకుల వివాదాల) ట్రిబ్యునల్ జారీచేసిన ఉత్తర్వుపై అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం చేసుకొన్న అప్పీలను సుప్రీంకోర్టు నేడు కొట్టివేసినది

అంతేకాక సెక్షన్ 34 వ చెల్లనేరదంటూ కొన్నిబ్యాంకు ఉద్యోగుల సంఘాలు పెటుకొన్న రిట్ దరఖాస్తులనుకూడా కోర్టు కొటివేసినది

ఆ సెక్షన్ రాజ్యాంగ బద్ధమైనదని దానిలో హేతువిరుద్ధమైనదేమీ లేదని కోర్టు నిర్ణయించినది

పంచాయతీ రాజ్య పరిశీలకబృందం

బందరుకు రాక

మచిలీపట్నం ఆగస్టు 28

గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంద సంస్థలచే పంపబడిన పరిశీలక బృందం శ్రీ ఆర్ కె. పాటిల్ నాయకత్వాన ఆంధ్రలో పంచాయతీరాజ పరిపాలనా విధానాన్ని పరిశీలించే నిమిత్తం ఇక్కడకువచ్చిన, సందర్భములో జిల్లా పరిషత్తు సమావేశం జరిగింది పరిషత్తు అధ్యక్షులు యస్ ఆర్. వై శివరామప్రసాద్ బహాదూర్ కార్యదర్శి శ్రీ బి రామలింగస్వామి, జిల్లా కలెక్టరు డా॥ రామ్ కె. వేపా ఈ బృందంవారికి స్వాగతమిచ్చారు.

సుమారు 200 మంది ప్రతినిధులు ఆంధ్రదేశపు నలుమూలలనుంచి వచ్చియిందు పాల్గొన్నారు బెంగుళూరు నుండి శ్రీ పార్థసారాయణ పండిట్ వరంగల్లునుండి శ్రీ రఘోత్తమాచారి, విజయవాడ నుంచి శ్రీ ప్రకాశవంద్రశతపతి శ్రీ బమ్మంపెట్టు విష్ణు వర్ధనరావు. ఏలూరి నుంచి శ్రీ కందుకూరి వెంకటసుబ్బారావు వచ్చిన వారిలో ప్రముఖులు

తాము పంచాయతీ రాజ్య పరిపాలన రాజస్థాన్‌లో పరిశీలించామని తరువాత ఆంధ్రకు వచ్చామని శ్రీ పాటిల్ అన్నారు.

అప్పుడు శ్రీ దుంగ రాజేశ్వరరావు జిల్లా పరిషత్తు కార్యకలాపాలను యిటీవల జరిగిన జిల్లా పరిషత్తు అధ్యక్షుల సమావేశ వివరాలు మొదలగునవి వివరించారు

ఇతర సభ్యులు శ్రీ యుతులు వేముల కూర్మయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి మొదలగువారు మాట్లాడుతూ, జిల్లా పరిషత్తులకు ప్రత్యేక ఎన్నికలుండాలనీ లేనియెడల పరిషతులను దనికవాదులు తమ అధికారంలో వుంచుకుంటున్నారనీ అన్నారు శ్రీ పి. వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్తు యాజమాన్యం క్రింద జిల్లా పోలీసు శాఖనుకూడా ఉంచాలని సూచించారు. శ్రీ యు రాజేశ్వరరావు, జిల్లా అధికారులు, కార్యదర్శులుగా గల ఒక జిల్లా మంత్రిమండలి లాంటిది వుంటే పరిపాలన సక్రమంగా నిర్వహింప వచ్చునని సూచించారు.

భాషా ప్రాతిపదికపై ప్రత్యేక పంజాబీ రాష్ట్రం ఏర్పాటు

భారత ప్రభుత్వానికి నగరసభ విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 28

పంజాబీ సుబా నిర్మాణానికి అంగీకరించి మాస్టర్ తారా సింగ్ పాలాలను రక్షించవలసిందిగా భారత ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధాని శ్రీ నెహ్రూకు విజ్ఞప్తిచేస్తూ నేడు ప్రతాపగిరి కోటలో జరిగిన సభ తీర్మానించింది.

మహాజనం హాజరైన ఈ సభకు మైసూర్ అసెంబ్లీ సభ్యులు శ్రీ శ్యామ్ సుందర్ అధ్యక్షతవహించారు సర్వశ్రీ స్వతంత్ర పార్టీ నాయకులు గౌతు లచ్చన్న రాష్ట్ర విధాన పరిషత్‌లో ప్రతిపక్షనాయకులు మక్తం మొహియుద్దీన్, రఘునాథ్ పర్దాద్ సక్సేనా శంకర్రావు బోర్గొన్కర్ తెలంగాణా మహా సభ కార్యదర్శి ఇ వి పద్మనాభన్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రభృతులు పంజాబీ సుబా విషయంగా కేంద్ర ప్రభుత్వం. ముఖ్యంగా ప్రధాని నెహ్రూ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ ఈ సభలో ప్రసంగించారు

భాషా ప్రాతిపదికపై దేశమంతటా రాష్ట్రాల పునర్విభజన జరిగినప్పుడు ఒక్క పంజాబీల విషయంలో మాత్రం ఈ సిద్ధాంతం అనువర్తించే అవకాశం లేదనటం అన్యాయమనీ ఇంటనగరాల పౌరులు దేశస్వాతంత్ర్యానికై నిస్వార్థంగా పోరాడిన మాస్టర్ తారాసింగ్‌లాటి మహనీయ వ్యక్తి దేశ భక్తుడు అమరణ నిరశన దీక్ష సాగిస్తూ వున్నప్పుడు కేంద్రం ఖాతరు చేయకపోవటం అనుచితమనీ ఈ సభ తీర్మానంలో పేర్కొన్నది

వర్తమాన కేంద్ర ప్రభుత్వం మొండి తనంగా వ్యవహరిస్తూ ప్రజలకు పలు యిబ్బందులను కలుగచేస్తున్నదని శ్రీ లచ్చన్న ప్రసంగించారు విమర్శించారు

పంజాబీ సుబా అందోళన వల్ల ఏర్పడిన పరిస్థితుల మంచి చెడ్డలు అంచనా వేయటానికై కేంద్రంచే పంజాబు పంపబడిన ప్రతినిధి వర్గంలో సభ్యుడైన డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ. అక్కడ కొంతమంది తెరమరుగునవుండి దుస్సంఘటనల కల్పించి తమ ప్రయోజనాలు సాధించుకోయత్నిస్తున్నారనీ వారు నిజమైన దేశద్రోహులనీ అన్నారు.

పంజాబీసుబానిర్మాణానికి ప్రధాని శ్రీ నెహ్రూ అంగీకరించక పోవటం అశాస్త్రీయ మన్నారు శ్రీ మక్తం.

లఘుపరిశ్రమల అభివృద్ధిసంఘం

డైరెక్టర్ నియామకం

హైదరాబాదు ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమాభివృద్ధి సంఘం ఏర్పడిందనీ దానికి పరిశ్రమల కార్యదర్శి అధ్యక్షుడుగానూ పారిశ్రామిక వాణిజ్య శాఖల ప్రత్యేక డైరెక్టరు మేనేజింగు డైరెక్టరుగానూ వ్యవహరిస్తారని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడించారు

4 గురుఅధికారడైరెక్టర్లు 9మందిఅనధికార డైరెక్టరులు ఉండే ఈ సంఘానికి సనత్ నగర్ పారిశ్రామిక క్షేత్రానికి చెందిన శ్రీ టి వి జి నాయుడు ఉపాధ్యక్షుడుగా ఉంటారు

ప్రయివేట్ రంగంలో లాగా ఈ సంఘానికి డిపార్టుమెంట్ కేంద్రాల నప్పగించి ప్రభుత్వం రు.50 వేల విరాళమివ్వటానికి నిశ్చయించిందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న 7 పారిశ్రామిక క్షేత్రాలు. ప్రభుత్వ సహాయం పొందే 12 క్షేత్రాలను కూడా ఈ సంఘానికి అప్పగించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదట.

ఈ సంఘానికి ప్రభుత్వ పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి హైదరాబాద్‌లోని ఆర్థిక సలహాదారు, భారతదేశ లఘుపరిశ్రమల సేవా సంస్థ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి ఎస్. రాజు, ఎ ఎస్ ఆర్ గూటి శ్రీ ఎస్ రామకృష్ణ, శాసన మండలి సభ్యుడు శ్రీ రాజు వెంకటసుబ్బారెడ్డి, శ్రీ ఎ. సి జెన్, శ్రీ ఎ.వి. రెడ్డి, శ్రీ రోషన్ అలిఖాన్ శ్రీ టి జి లక్ష్మయ్య శ్రీ కృష్ణ పళ్ళేలు తదితరులు వ్యవహరిస్తారు.

వాల్తేరులో కుమారి యామినీ కృష్ణమూర్తి నాట్య ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 28

ఆంధ్ర విశ్వవిద్యాలయ బహిరంగ నాటకశాలలో మొన్న కుమారి యామినీ కృష్ణమూర్తి నృత్య ప్రదర్శన జరిగింది. వాల్తేరు డైనేఆర్ట్స్ సొసైటీ వారు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ ఇ. వి. గోపాలస్వామి నాయకి ప్రజ్ఞాప్రాభవాలను ప్రశంసించారు ప్రదర్శనను ఏర్పాటు చేసినవారి తరపున శ్రీ సి. పి రావు సదస్యులకు నర్తకికి అభినందనలు తెల్పారు.

లోకసభలో వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 28

సామీ రామేశ్వరాలయం [illegible] మందిరం దికాన్ హోటల్లో నిన్న సంభవించిన బాంబు ప్రేలుడు సంఘటన పలితంగా ఏర్పడిన పరిస్థితిపై చర్చ జరపాలని కోరుతూ స్వతంత్ర సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి ప్రతిపాదించబడిన వాయిదా తీర్మానానికి లోకసభలో సభాపతి నేడు అనుమతి నిరాకరించారు

ఈ సంఘటనపై ఇప్పుడు చర్చ జరుగుతున్నదని దేశ వ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ బి ఎన్ దాతార్ అన్నారు

శ్రీ రంగారెడ్డికి గౌతు లచ్చన్న సవాలు

హైదరాబాద్ ఆగస్టు 28

మద్య నిషేధ సమస్యను తీసుకొని తాము ఎన్నికల్లో పోటీ చేయడానికి సంసిద్ధంగా వున్నట్టు, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న నేడు వ్యక్తపరిచారు ఉప ముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి తెలంగాణాలో మద్య నిషేధాన్ని ఆమోదించిన వారికే కాంగ్రెస్ బలపరుస్తుందనే ప్రకటనకు సమాధానంగా శ్రీ లచ్చన్న పై విధంగా సవాలుచేశారు.

అమ్మకంపన్ను సవరణ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 28

స్వల్ప మార్పులతో అమ్మకం పన్ను సవరణ బిల్లును పరిశీలక సంఘం నివేదించిన స్వరూపంలో లోకసభ నేడు ఆమోదించినది.

పత్రికల ధరలు పటుల చట్టం

గడువు నిరవధికంగా పొడిగింపు బిల్లు

న్యూఢిల్లీ ఆగస్టు 28

1956 వ సంవత్సరపు వార్తా పత్రికల ధర పటుల చటం గడువును నిరవధికంగా పొడిగించటానికి ఉద్దేశించిన ఒక బిల్లును కేంద్ర సమాచార ప్రసార శాఖమంత్రి డాక్టర్ బి వి కేస్కర్ నేడు లోకసభలో ప్రతిపాదించారు ఆ బిల్లు గడువు సెప్టెంబర్ 6 వ తేదితో ముగిసేది

ఉను ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ ఆగస్టు 28

బెల్గ్రేడ్‌కు వెడుతూ ఇక్కడికి వచ్చిన బర్మా ప్రధాని ఉను భారత ప్రధానితో చర్చల నిమిత్తం నేడిక్కడికి వచ్చారు.

గయ నుంచి రైలులో ఇక్కడికి వచ్చిన ఉనుకు రైల్వే స్టేషన్‌లో ఉత్సాహ భరితమైన స్వాగతం లభించినది స్టేషనునుంచి ప్రధాని నెహ్రూ నివాస గృహం వరకు దారిపొడుగునా ప్రజలు ఉనును చూచి హర్షధ్వనులు చేశారు. ఉను ప్రధాని అతిథిగా ఆయన నివాస గృహంలో ఉంటున్నారు.

విలేకరులతో మాట్లాడుతూ ఉను జర్మనీ సమస్య పై ప్రత్యేకించి బెర్లిన్ సమస్యను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరిపి, పరిష్కారం కుదుర్చుకోవాలని అగ్రరాజ్య పంచకానికి విజ్ఞప్తి చేసే విషయం బెల్గ్రేడ్ తటస్థ శిఖరాగ్ర సమావేశంలో చర్చకు రాగలదని అన్నారు.

బెర్లిన్ సమస్య తీవ్రమైనదే కాని విషయమైనది కాదని బర్మా ప్రధాని అభిప్రాయ పడ్డారు

బెల్గ్రేడ్ సమావేశానికి హాజరైన ఏ దేశం కూడా మూడవ కూటమి అవతరణను కోరటంలేదనే తాము అనుకొంటున్నామని ఆయన అన్నారు.

ఎలిజబెత్ పర్యటన వార్తాచిత్రం

మద్రాసు రాష్ట్రంలో ప్రదర్శించవద్దని కేంద్రానికి సిఫారసు

మద్రాసు, ఆగస్టు 28

ఎలిజబెత్‌రాణి పర్యటన సందర్భంలో తీసిన రంగుల వార్తా చిత్రాన్ని మద్రాసు రాష్ట్రంలో ప్రదర్శించ నియరాదని కేంద్రానికి సిఫారసు చేసినట్లు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు

మద్రాసులో ఎలిజబెత్ పర్యటనకు సంబంధించిన వివరాలను యీ చిత్రంలో ప్రదర్శించక పోవటమే దానికి కారణం బాలల ప్రదర్శనం పోర్టు సెంటు జార్జి మొదలైన దృశ్యాలను యీ చిత్రంలో ప్రదర్శించలేదు.

ఖాదీ భండార్‌లో దొంగతనం

హైదరాబాదు. ఆగస్టు 28

ప్రతాపగిరిలోనున్న ఖాదీభండార్‌లో వెంటిలేటర్ ద్వారా ఎవరో దుండగులు ప్రవేశించి ఖరీదైన చాలా సిల్కు చీరెలను దొంగిలించుకొని వెళ్ళారు పోలీసులు తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

కేరళ బస్సు ప్రమాదంపై విచారణ

త్రివేంద్రం ఆగస్టు 28

చెటువుజా బస్సు ప్రమాదంపై విచారణకు కేరళ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసినది.

కటాంగా సైన్యంలో నుంచి ఉద్వాసన

(1 వ పేజీ తరువాయి)

వారు కాని అనంతరమెత బలప్రయోగం చేస్తామని భారత సైన్యం అంతిమ హెచ్చరిక చేయటంతో లొంగిపోయారు

మధ్యాహ్నం పోంబే రేడియో సమావేశం అనంతరం ప్రత్యేక భద్రతా నిబంధనలు రద్దు చేయబడినవి కాని యూరోపియన్ అధికారుల కోసం వేట మాత్రం ఆగలేదు

ఏమితిదళాలు నేటి ఉదయం ఎలిజబెత్‌విల్ కేంద్ర శాసనాల ఆఫీసుపై దాడి జరిపి బయటి ప్రపంచంతో టెలిగ్రాఫ్ టెలిఫోన్ సంబంధాలను తెగ తెంపులు చేసినవి ప్రభుత్వ రేడియోను కూడా స్వాధీనపరచుకొన్నవి

అయితే తర్వాత తపాలా ఆఫీసు నుంచి దళాలు ఉపసంహరింపబడినవి. వార్తా వాహకి పొకర్యాలు తిరిగి పని చేయనారంభించినవి.

నగర కేంద్ర భాగం ప్రశాంతంగా ఉన్నది తమ దేశపు ల స్థితిగతుల గురించి విదేశ దౌత్యాధికారులు చర్చలు జరుపుతున్నారు.

గత ఫిబ్రవరి నెలలో భద్రతా మండలి గైకొన్న ఒక తీర్మానాన్ను పరించి సమితి ఈ చర్చలు గైకొంటున్నది.

శ్రీ లంగారెడ్డికి గౌతు లచ్చన్న సవాలు

హైదరాబాద్ ఆగస్టు 28

మద్య నిషేధ సమస్యను తీసుకొని తాము ఎన్నికల్లో పోటీ చేయడానికి సంసిద్ధంగా వున్నట్టు, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న నేడు వ్యక్తపరిచారు ఉప ముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి తెలంగాణాలో మద్య నిషేధాన్ని ఆమోదించిన వారికే కాంగ్రెస్ బలపరుస్తుందనే ప్రకటనకు సమాధానంగా శ్రీ లచ్చన్న పై విధంగా సవాలుచేశారు.

హంగెరీ పర్యటనకు ప్రధాని అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

హంగెరీ ని సందర్శించటానికి రావాలని ఆదేశం ప్రధాని డాక్టర్ ఫెరెంక్ మ్యూనిచ్ అందజేసిన ఆహ్వానాన్ని ప్రధాని నెహ్రూ అంగీకరించి పట్టు నేడిక్కడ జారీచేసి సంయుక్త ప్రకటన తల్లి వెల్లడైనది.

హంగెరీ ప్రజా రిపబ్లిక్ ప్రధాన మంత్రి డాక్టర్ ఫెరాయ్ ఫెరెంక్ మ్యూనిచ్. భారత ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ చేసిన సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలా ఉంది.

"భారత ప్రభుత్వం ఆహ్వానంపై హంగెరీ ప్రజారిపబ్లిక్ ప్రధాన మంత్రి డాక్టర్ ఫెరెంటిక్ మ్యూనిచ్ తమ సతీమణితో, హంగెరీ ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారులతో పాటు ఆగస్టు 24 నుండి 27 వ తేదీ వరకు భారతదేశం సందర్శించారు.

భారత, హంగెరీ దేశాల ప్రధాన మంత్రులు తమ ఉభయ దేశాల క్షేమానికి సంబంధించిన విషయాల పైనా, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి జర్మన్ శాంతిసంధికి సంబంధించిన సమస్య, అన్ని రకాల అణుశక్తి ఆయుధాల పైనా నిషేధం: కట్టుదిట్టమైన అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద పూర్తి నిరాయుధీకరణవంటి విషయాలపైనా చర్చించుకొన్నారు. ప్రధాన మంత్రులు ఉభయులుకూడా పలవిధానాన్ని. జాతి విచక్షణను అంతమొందించడానికి, వెనుకబడిన ప్రాంతాలకు అవి స్వేచ్ఛగా ఆర్థిక సాంఘిక రంగాలలో పురోగమించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని, అంగీకరించారు తమ ఉభయ దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక వ్యవహారాలలో సహకారం పెంపొందుతున్నందుకు ఉభయ ప్రధానులు సంతృప్తిని ప్రకటించారు. 'త్వరలో ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక ఒడంబడిక జరుగనున్నదన్న విషయం కూడ ఈ సందర్భంలో ఆమోదించారు.

హంగెరీ ప్రధాన మంత్రి భారత దేశం విచ్చేసి వివిధ విషయాలపై భారత ప్రధానితో చర్చించి తమ అభిప్రాయాలు తెలిపే అవకాశం కలిగినందుకు ఇరువురూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

ఉభయ దేశాల మధ్య నెలకొన్న స్నేహ సంబంధాలు హంగెరీ ప్రధాని రాకతో మరింత బలపడగలవన్న ఆశాభావాన్ని వారు వెలిబుచ్చారు.

రాష్ట్ర పశువైద్య సంఘం

ఆదోనిలో ప్రారంభం

ఆదోని, ఆగస్టు 28

జిల్లా పశువైద్యశాఖ ప్రత్యేకాధికారి డాక్టరు డి అబ్దుల్ హఫీజ్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ పశువైద్య సంఘం ఏర్పాటయింది ఈ సంఘానికి డాకరు బి హనుమంతరావు ప్రధాన కార్యదర్శి, డాక్టరు ఎ. సత్యనారాయణ కోశాధికారులుగాఎన్నికయ్యారు

సంఘావతరణ సందర్భంలో జరిగిన సమావేశం డాక్టరు బి ఉమామహేశ్వరరావు వందన సమర్పణతో ముగిసింది.

జనగాంలో జనసంఘ సన్నాహాలు

జనగాం. ఆగస్టు 28

రాబోవు ఎన్నికలలో 11 శాసన సభ సానాలకు జనసంఘ స్థానిక శాఖ పోటి చేస్తుందనీ, మరో మూడు స్థానాలలో స్వతంత్ర అభ్యర్థులను బలపరుస్తుందని తెలుస్తున్నది.

రాబోవు ఎన్నికల్లో శక్తివంతంగా పాలొనే నిమిత్తం తెలంగాణా జనసంఘ నాయకుడు శ్రీ లక్ష్మీనారాయణ హైదరాబాదు జనసంఘకార్యదర్శి శ్రీ వి. రామారావులు ఇటివల జనగాంను సందర్శించారు

హుయెన్‌ట్సాంగ్‌కు స్మారక చిహ్నం

నలందావద్ద నిర్మించటానికి ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

7వ శతాబ్దంలో ఇండియాను సందర్శించిన చైనా పరివ్రాజకుడు పండితుడు హుయెన్‌ట్సాంగ్ పేరిట ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించగలందు లకై భారత ప్రభుత్వం ఒకపథకాన్ని ఆమోదించింది.

బిహారులో నలందావద పుష్కరతటాకం సమీపంలో ఒక42 ఎకరాల మేరలో ఈ స్మారక చిహ్నం నెలకొల్ప బడుతుంది. హుయెన్‌ట్సాంగ్ భౌతికావశేషాలు అక్షర నిక్షిప్తం చేయబడతాయి ఈ పథకం ప్రకారం ఒక భవనం. దాంపుటూ చైనా వాస్తు శాస్త్ర లైబ్రరిలో పోటలు వేయబడతాయి.

భవనంలోని హాలులో పాలరాతి పీఠంపై హుయెన్‌ట్సాంగ్ విగ్రహం ఉంచబడుతుంది పరిశోధకుల నిమిత్తం ఇందులో ఒక లైబ్రరికూడా ఏర్పాటు చేస్తారు 1963లో ఈ స్మారక చిహ్నం నిర్మాణం పూర్తి అవుతుందనీ దీని నిర్మాణానికి రు. 11 2 లక్షలు ఖర్చు కాగలదని అంచనా.

నాగార్జున కళాసమితి

కార్యవర్గ సభ్యత్వం

మచిలీపట్నం. ఆగస్టు 28

కృష్ణాజిల్లాపరిషత్తుయొక్క అత్యవసర సమావేశంలో "నాగార్జున కళాసమితి" కార్యవర్గంలో పరిషత్తుకు. అధ్యక్షులు, జిల్లాకలెక్టరు కాక మరిదరు సభ్యులుగా వుండవలసిన విషయం చర్చకు వచ్చినప్పుడు. ప్రభుత్వంవారు కళాసమితి అధ్యక్షుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు లేక ననుసరించి, యిద్దరుసభ్యులు (కలెక్టరు, పరిషత్తు అధ్యక్షులు) కార్యవర్గములోవుండే ప్రతిపాదనకు. పరిషత్తు అంగీకరించవలసిందిగా చేసిన సూచనను నిరసిస్తూ సభ్యులు ప్రసంగించారు ప్రభుత్వం జిలాపరిషత్తుకు యిటువంటి సూచనను చేయటం ప్రజాస్వామ్యాన్ని త్రోసిపుచ్చుటమే అని ప్రజలపై ప్రభుత్వాభిప్రాయాలను రుద్దటమేనని సభ్యులు శ్రీపిల్లలమర్రి వెంకటేశ్వరు, సుత్తారా జారావు వేముల కూర్మయ్య, వి. సత్యనారాయణప్రసాద్, గుంటూరు బావనయ్య, మరుపిళ్ళ చిట్టి, పి వి. సుబ్బయ్య, కాని వెంకటరత్నం యం రాజేశ్వరరావు, యం.ఆర్. అప్పారావులు అన్నారు. సుదీర్ఘమైన చర్చల అనంతరం యిదివరలో (11-5-61)చేసిన జిల్లాపరిషత్తు తీర్మానమును పునరుద్దాటించుచూ. నాగార్జున కళాసమితలో జిల్లాకలెక్టరు, పరిషత్తు అధ్యక్షులు కాక, మరిదరు పరిషత్తు సభ్యులకు సమితి కార్యవరంలో సభ్యత్వముండాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

పంచాయత

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ : (4255)

సోమవారం 28-8-1961

100 కిలో (గాముల తూకంలో

వన్నబియ్యం	67-00	78-00
ముతక బిః	57 00	58 00
అక్కుళ్ళు	58 50	61 00
19 నెంబరు బిః	58-00	61 00
గొట్టు	50 00	51-00
24 నెం బిః	65 00	67-00
యస్.కె కె బిః	63-00	65 00
కుమ్మ బిః	62-00	63 00
డి బి.	61-00	62-00
తెల్ల జొన్నలు	34-00	37 00
తపే జొన్నలు	28 50	35 00
పచ్చ జొః	32 50	33 50
పసుపు	115 00	120 00
కందులు	40-00	44 00
ఎర్ర కందులు	35 00	36 00
పెసలు	33 00	38 00
మినుములు	46 00	50 00
లంకలు	—	—
పెసగలు	44-00	48 00
ఉలవలు	34 00	35 00
బెల్లం	28 00	41 00
మిర్చి	80 00	130 00
తింతవండు	65 00	80 00
ఉలిగడ	28 00	36 00
గోధుమ	55 00	62 00
మక్క గోధుమ	58 00	59 00
కుసుమలు	45 50	49 00
నువ్వులు	82 00	115 00
ఇలావిపలకు	87 00	87-00
పెదది	115 00	117-00
ఆముదాలు	64-00	68 00
పత్తిగింజలు	34 00	37 00
మూడి 10 కి గ్రా	21 25	—
పెద కందిపప్పు	58 00	60 00
చిన్నకందిపప్పు	52 00	53 00
మినప పప్పు	70-00	74 00
పెసరపప్పు	55 00	58 00
పెసగ పప్పు	54 00	55 00
శనగపప్పు	52 00	53 00
ధనియాలు	75 00	80 00
ఇలాచీకాయ	75-00	—

పత్తి రెడి (క్వింటల్ ధర)	
బెంగాల్ దేశీ రు	229-00 263 00
ధోలేరా	213 00 219 00
జరిలా	229-00 256 00
విజయాబోచ్	259-00 293-00
విదేశీ	
కార్నాక్	1625 00 1950-00
సూడాన్	1400 00 1795 00
నూనెగింజలు (వాయిదా)	
ఆముదాలు (పె)	170 50
(మా)	170 37
అవిశె (పె)	40 81
(పతి గింజలు (పె)	94 00
నూనె గింజలు (రెడీ)	
వేరుసెనగ పెద్దవి	50 00
,, (నిజాం)	52 00
కోరమాండల్	53 62
అవిశె (పెద్దవి)	40 00
(చిన్నవి)	38 25
ఆముదాలు (మద్రాసు)	34 50
(పెదవి)	33 50
వేరుశనగ నూనె (రెడీ)	21 60
ఆవ నూనె (రెడీ)	18 25
ఆముదం మొదటి పట్టు	15 90
రెండవ రకం	15 20
కొబ్బరి నూనె	24 50
కర్పూరం (రెడీ)	21 95
లవంగాలు (,,)	380 00
మిరియాలు (,,)	215 00
పాడరసం (,,)	2600 00
రాగి (తుక్కు)	220 00
సీసం	73 00
తుత్తునాగం	161 00
తగరం	169-00
150 డి ఇటలీ	18-73
120 డి ,,	197 4
150 డి జపాను	22-40

ఎఱ్ఱుడి భూమయ్య వారాయిడ

వెండి బంగారం వగలవర్తకులు

పెదంబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజాన బంగారం	144-75
కిలో మార్కు బిళ్ళ	145 00
పొంది వంద కులాలకు	287-00
తు 1 కి	2-40
వవరము	94 00

బొంబాయి మార్కెటు

బొంబాయి, ఆగస్టు 28

బులియన్:	
వెండి రెడి	204 00
వాయిదా	204 00
బంగారం రెడి	123 35
వాయిదా	122 10
వవరమ్	94.25

రేపు హాజ్వల సంయుక్త వారం

ఎ. వి యమ్ వారి

* ఛాయ *

ప్రభాత్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికిందరాబాద్

ఆటలు: 2.45 6 15 9 30. — ఆటలు: 6 15, 9.30.

ఘనా రాయబారి మరణం

గుండెజబ్బు కారణంగా

న్యూఢిల్లీ ఆగస్టు 28

భారతదేశంలోని ఘనా రాయబారి వానా క్వంచేనాకేనా ఇవాళ ఉదయం గం 6 30 ని లకు గుండెజబ్బుతో మరణించారు.

శ్రీ కేనా ఇవాళ ఉదయమే గుండెలో నొప్పిగా ఉందని అన్నారు వెంటనే ఆయనసతీమణి ఒకమోతాదు మందిచ్చింది కొంతసేపు నిమ్మళించినట్టుగా కనిపించింది అయినా డాక్టర్లను పిలిపించారు వారు పరీక్షించి వెద్యశాలకు చేర్చి పరీక్ష చేయించుకోమని సలహా ఇచ్చారు తెల్లవారుఝామున గం 4 45ని లకు ఆయనను స్పృహకి కొనివెళ్ళి లిఫ్టులో మొదటి అంతస్తులోకి తీసుకొని వెడుతూండగా ఆయన మరణించారు

1959లో ఆయనను భారతదేశంలో రాయబారిగా నియమించారు

ఆయన వయస్సు 48 ఏండ్లు భార్య గర్భిణితో ఉన్నది ప్రత్యేక విమానంలో ఆయన శవాన్ని ఘనాకు చేరుస్తున్నారు శవంతోపాటు ఆయన భార్య ఒక ఘనా అధికారి కూడా వెళ్తారు

రాజధాని నగరంలో విచారసూచకంగా పతాకాలను అయనగౌరవార్థం సగానికి దించారు

ఆల్జీరియాలో ముస్లింలదౌర్జన్యం

అల్జియర్స్ ఆగస్టు 28

ఆలీరియాలో ముస్లింల దౌర్జన్యాలు పెరిగిపోతున్నకారణంగా 10 మంది మరణించారు 221 మందికి గాయాలైనవి అల్జీర్స్ ఓరాన్‌ల లో గత 48 గంటలలోను యీ దౌర్జన్య కాండ జరిగింది.

మద్రాసు రాష్ట్రంలో అణుశక్తి యంత్రం

:(o):

శాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

మద్రాసు, ఆగస్టు 28

మద్రాసు రాష్ట్రంలో ఒక అణుశక్తి యంత్రాన్ని నెలకొల్పటానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నటు నేడు శాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

ఈ యంత్రాన్ని నెలకొల్పందుకుగాను ప్రాథమిక పరిశీలనలు జరిపేందుకై తృతీయ పంచవర్షప్రణాళికలో రు. 10 లక్షలు కేటాయించామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

దక్షిణాదిన ఒక అణుశక్తి యంత్రాన్ని నెలకొల్పవలసిన అవసరం ఉన్నదని కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించిందన్నారు

తృతీయ పంచవర్షప్రణాళికలో మద్రాసు రాష్ట్రానికి రు 290 89 కోట్లు కేటాయించారనీ యీ మొత్తం సరిపోవచ్చని భావించవచ్చునని అన్నారు

ఒక రాష్ట్రంయొక్క వెనుకబడిన తనం, ద్వితీయ ప్రణాళికలో అది సాధించిన విజయాలు మొదలైన వాటిపై ఆధారపడి తృతీయ ప్రణాళిక స్వరూపం నిరయించబడుతుందన్నారు

తృతీయ ప్రణాళిక ప్రతినొక్కదానిని సభ ముందుంచుతామనీ. అవసరమైతే సభ్యులు దానిపై చర్చించవచ్చుననీ ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.

కొలంబో ఆగస్టు 28

తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశానికి హాజరయేందుకుగాను శ్రీ లంక ప్రధానీ శ్రీమతి సిరిమావో బండారనాయకే రేపు బయలుదేరి బెల్గ్రేడ్ వెళ్లుతున్నారు.

కాంగో కేంద్ర ప్రభుత్వం

సమితిచర్యలనుబలపరుస్తున్నట్లు లోక్‌సభలో నెహూ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

కాంగో కేంద్రప్రభుత్వాన్ని బలపరచేందుకు, కటాంగాలోని తిరుగుబాటు దారులను అణచివేసేందుకు సమితి అధికారులు చర్యలు తీసుకొంటున్నారనీ యీ చర్యలను భారతదేశం ఆమోదిస్తున్నదనీ నేడు లోక్‌సభలో ప్రధాని నెహూ అన్నారు.

సమితి నాయకత్వం క్రింద కటాంగాకు 16 విమానాలలో భారతీయ దళాలను పంపినమాట వాస్తవమేనా అని శ్రీ హేంబారువా ప్రశ్నించగా నెహూ పైసమాధానమిచ్చారు

ప్రస్తుతం కాంగోలో 9వేల మంది భారతీయ సైనికులున్నారనీ నెహూ ఉపప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు భారతీయసైన్యాలు అక్కడక్కడ చెదురుగాలేవనీ, సైనికులంతా ఒకచోట ఉన్నారనీ అన్నారు. భారత ప్రభుత్వం విధించిన షరతులన్నిటినీ సమితి అనుసరిస్తున్నదన్నారు

భారతీయదళాలను ఎప్పుడు వెనుకకు పిలిపించేది చెప్పలేమన్నారు.

దళారీల తొలగింపు రైతుకు శ్రేయస్కరం

:(o):

కేంద్రమంత్రి దేశ్‌ముఖ్ అభిభాషణ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, ఆగస్టు 28

కృషపడి చెమటోడ్చి ఉత్పత్తిచేసేవారి స్థితి అధమగతిలో ఉండగా ఏ శ్రమాలేని మధ్యవర్తి దానిఫలం తో సుఖిస్తున్నాడు ఈ దౌర్భాగ్యం పోవాలంటే రైతుకే వ్యాపారం సౌకర్యం కలిగించాలి"అని కేంద్రమంత్రి శ్రీ పంజాబురావు దేశ్‌ముఖ్ ప్రసంగిస్తూ అన్నారు.

వానాటికి దేశం పారిశ్రామికాభ్యుదయం పొందుతున్న ఈసమయంలో ప్రజానీకం అధికసంఖ్యలో నగరాలవైపు వస్తున్నది ఈ సందర్భంలో వారి అవసరాలకు అనుగుణంగా క్రమబద్ధమైన వ్యాపారసంకలను నడిపే అవసరం ఎంతయినా ఉన్నది అని శ్రీ పంజాబురావు దేశముఖ్ ఇక్కడ నాబెనిరియవరిశోధనసంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు

సరుకుల మంచిచెడలు నిరయంచుకోకుండా ఎగుమతులు చేసుకోవడం వల్ల ఎంతో వ్యర్థ వ్యయమవుతున్నదని ఆయన అన్నారు

ఇందువల దేశానికి అప్రతిష్ఠతో పాటు విదేశీమారకద్రవ్యనష్టంకూడా సంభవిస్తున్నదని తెలిపారు

మహాసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ నూకల రామచంద్రారెడ్డి వ్యవసాయ శాఖామాత్యులు ఈ క్రింది విధంగా ఉపన్యసించారు

"అభివృద్ధిదశలోనున్నఆర్థికకార్యక్రమాల దృష్ట్యా వ్యవసాయోత్పత్తిని మార్కెట్‌లోకి కొనిరావటానికి, వ్యవసాయదారునికి తగిన సహాయం చేయాలి అందుకు అతని ఉత్పత్తికి తగిన విలువమానం రావటానికి, కొనుగోలు అమ్మకాలకు ఒకప్రమాణాన్ని నిర్ణయించటం జరగాలి ఈ సందర్భంలోని అటు ఆంధ్రలోను ఇటు తెలంగాణాలోనుకలిపి ఒకేమార్కెటు విధానాన్ని అమలుజరుపనిశ్చయించి "ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తి లిప్ స్టాక్‌మార్కెటు యాక్టు" అను నొకదాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం దాన్ని జాయింటు సెలెక్టు కమిటికి పంపటంగూడా జరిగింది—

వ్యవసాయోత్పత్తినిమార్కెటుచేసే సందర్భంలో మరొక ముఖ్య కార్యక్రమంగూడా అమలుపరుచుకున్నది ఉత్పత్తిఅయిన సరకును తరగతి వారీగా గ్రేడుచేయటం, దాన్ని ప్రమాణీకరించటం జరగాలి ఇలా చేసిన అనంతరం మార్కెటునకు తీసికొనిపోవాలి నిజానికి ఈ పనిని రితిచేస్తే బాగుంటుంది. ఉత్పత్తి అయిన సరకులో నేడు ఎంత కలిఉంటున్నదో బయటకు మనం ఎగుమతిచేసేసరకులలో ఎంత నాసిరకం ఉంటున్నదో మనకు తెలుసు ఈ దుస్థితి పోవాలి అందుకని జాతీయప్రమాణాలస్థాయిలోకి మనంగూడా ఈ సరకులను తీసుకొనిరావాలి అపుడే కొనుగోలుదారునికి నాణ్యమయిన సరకు లభిస్తుంది.

"అగ్‌మార్కు"ప్రమాణాలు కేంద్రప్రభుత్వం నిరయించినటివి అవే పంచవర్షప్రణాళికలోనికి వచ్చినవి

పొగాకును రైతులస్థాయిలో గ్రేడు చేయటానికి - ముఖ్యంగా గుంటూరు - ఒంగోలు ప్రాంతంలో చర్యలు తీసికొనబడుతున్నవి దీన్నే "అగ్‌మార్కు" చేయటం అంటారు

ఆంధ్రప్రదేశ్‌లో నూనె నిత నాలయిన వేరుసెనగ, ఆముదాలు, నువ్వులు ఎక్కువగా పండుతవి అలాగే చెఱకు జనపనార చింతపండు, మిరపకాయ, మామిడిపండ్లు నెయ్యి, తోళ్ళు ఉన్ని ఇలా అనేకం విరివిగా లభిస్తవి వీనికి సరిఅయిన మార్కెటును లభింపచేయాలంటే వీనినిగూడా గ్రేడుచేయాలి కొన్ని చేయబడుచున్నవి వ్యవసాయోత్పత్తులలోనూ, పొగాకువిషయంలోను ఈ గ్రేడింగ్ జరుగుచున్నది.

దినిద్వారా ఇకముందు నాణ్యమయిన గ్రేడింగ్ అయిన సరకు, లభ్యంకాగలదని నేను విశ్వసిస్తున్నాను

గుంటూరులో ప్రాంతీయకంట్రోలు లేబరేటరిని నెలకొల్పుచున్నందులకు కేంద్రప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ సంస్థ దినదినప్రవర్ధమానంకాగలదని ఆకాంక్షిస్తున్నాను.

బ్రిటిష్ గయానాకు త్వరలోనే స్వేచ్ఛ

ప్రధాని జగన్‌హమీ

జార్జిటౌన్ ఆగస్టు 28

బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యప్రదానం చేస్తామని ఇంగ్లండు చేసిన వాగ్దానం త్వరలోనే నెరవేరగలదని గయానా ప్రధాని చడీజగన్ నేడు రేడియో ప్రసంగంలో ప్రకటించారు

Printed by K. R. Pattabhiram, B.A., at the "Deccan Chronicle Press" 36, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal, L.M.E.E. for the Proprietors. Editor: P. Nageshwara Rao.

ప్రాగ్-పశ్చిమ దేశాల విదేశాంగ మంత్రుల మధ్య సంభాషణలు

న్యూయార్కులో జరపాలని డిగాలీకి కెన్నెడి లేఖ

వాషింగ్టన్, ఆగస్టు 28

న్యూయార్కులో సమితి సాధారణ సమావేశం సెప్టెంబరు 19న ప్రారంభమయిన సమయంలో, బెర్లిన్ సమస్యపై ప్రాగ్-పశ్చిమ దేశాల విదేశాంగమంత్రుల సంభాషణలు జరపడానికి అంగీకరించ వలసినదిగా కోరుతూ కెన్నెడి అధ్యక్షుడు డిగాలీకి ఒక లేఖ వ్రాసినట్లు అధికార వర్గాలలో అన్నారు

పశ్చిమ జర్మనీ ఎన్నికలు అయిపోయిన రెండు రోజులకే సమితి సమావేశం జరుగుతుంది

బెర్లిన్ సమస్య చాల తీవ్రంగా ఉన్నదని, పశ్చిమ రాజ్యాలు చొరవ చేసుకొని భారీ ఎత్తున సంప్రతింపులు సాగించాలని కెనెడి భావిస్తున్నట్లు తెలుస్తున్నది ఫ్రాన్సు యీ సూచనను సూత్రీకరించటం లేదు

ప్రాక్పశ్చిమ దేశాల మధ్య సంభాషణలను ఎక్కడ ఎప్పుడు ఏవిధంగా సాగించాలి అనే విషయం పైన మాత్రమే ఫ్రాన్సుకు - మిగిలిన పశ్చిమ రాజ్యాలకు అభిప్రాయ భేదాలున్నట్లు ఉన్నతస్థాయి అమెరికా ప్రభుత్వ అధికారులు విశ్వసిస్తున్నారు.

పశ్చిమ పాకిస్తాన్ పంజాబ్ సరిహద్దులు

నిబంధనల సవరింపుపై ఇరుదేశాలమధ్యఏకాభిప్రాయం

న్యూఢిల్లీ ఆగస్టు 28

పశ్చిమ పాకిస్తాన్ పంజాబ్ సరిహద్దు ప్రాంతానికి సంబంధించిన నిబంధనలపై భారత పాకిస్తాన్‌దేశాల ప్రతినిధివరాల సమావేశం మొన్న ఇక్కడ ముగిసింది సరిహద్దులనిబంధనల సవరింపలపైన ఇరు దేశాల ప్రతినిధివరాలమధ్య ఏకాభిప్రాయం కుదిరిందని సమావేశానంతరం వెలువడిన సంయుక్త ప్రకటన వెల్లడించింది. సవరించబడిన నిబంధనలు ఈ సరిహద్దు ప్రాంతాలలో తక్షణం అమలులోకి వస్తాయని ప్రకటన వివరించింది.

ఈ సమావేశం ఇక్కడ ఆగస్టు 22 నుంచి 26 వరకూ జరిగింది పశ్చిమ పాకిస్తాన్ రాజస్థాన్ గుజరాత్ సరిహద్దుల విభజనపైన కూడా చర్చలు జరిగాయి

కాంగ్రెస్ వైదొలగితే దేశానికిఅభ్యుదయం

ప్రజాపార్టీ తీర్మానం

విజయవాడ, ఆగస్టు 28

కృష్ణా జిల్లా ప్రజాపార్టీ సమావేశం శ్రీ ప్రకాశచంద్రశతపథి అధ్యక్షతను జరిగినది. కార్యదర్శి నండూరి సీతాపతి, గరికపుముక్క ఆశీర్వాదం, కాటూరి శేషగిరిరావు జిల్లా రాజకీయ పరిస్థితులను గూర్చి వివరించారు. కాంగ్రెస్‌ను ఓడించవలసినదని కాంగ్రెస్ పాలన నుండి దేశానికి విముక్తి కలిగిస్తే తప్ప దేశం అభ్యున్నతి నందజాలదని వివరించారు.

విజయవాడలో నీటిఎద్దడి

జీవితబీమాసంస్థనుంచి కోటిరూపాయల ఋణంకోసం దరఖాస్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 28

నీటిఎద్దడి సమస్య అనేకసంవత్సరాల నుంచీ ఇక్కడ ప్రబలంగా ఉన్నది కృష్ణానదినుంచి నీటి సరఫరా చేయడానికిమార్గాలుఅన్వేషించడానికి బదులుగా పురపాలకసంఘం వారు 4 గొట్టపుబావులను కృష్ణలంక పథకంక్రింద త్రవ్వించారు

కృష్ణానదినుంచి నీటిసరఫరాచేయడానికి సాగించిన పరిశోధనలు పూర్తి అయినవికాబట్టి దీనిని అమలుచేయటానికి ధనంకావలసివచ్చింది అందువల్ల పురపాలక సంఘ కమిషనరు జీవితబీమాసంస్థనుంచి ఒక కోటి రూపాయిలు ఋణం ఇప్పించమని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది

ఇటీవల వచ్చిన వరదలు వర్షాల మూలంగా వాలుగు గొట్టపుబావులు పాడైపోయినవి. వీటిని మరమ్మతు చేశారు బందరురోడ్డులోనిరిజర్వాయరును నింపి పట్టణప్రజల అవసరాలను తీర్చడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయి

ప్రెజిల్‌లో వార్తాపత్రికలు, ప్రసార కేంద్రాలు ప్రభుత్వవశం

:(o):

స్వచ్ఛంద దళాల ఏర్పాట్లు

యురగే, ఆగస్టు 28

రాష్ట్ర గవర్నరు ఉత్తర్వుల ననుసరించి బ్రెజిల్ గాన్‌బరా రాష్ట్రంలోని అన్ని తంతి, వార్తాప్రసార కేంద్రాలనూ, పత్రికా కార్యాలయాలనూ ప్రభుత్వం స్వాధీన పరచుకొన్నట్టు తెలుస్తున్నది.

స్వాతంత్ర్య పరిరక్షణార్థం స్వేచ్ఛావాదాన్ని పేకరించటానికి కొన్ని కేంద్రాలనునెలకొల్పనున్నట్టూ, దీనిలో సైనిక దళం జోక్యం చేసుకొనడం లేదనీ, తద్వారా సైనికులు దీనికి తమ వ్యతిరేకత చూపటం లేదని తెలుస్తున్నది

రియోఇగ్రేండ్ రాష్ట్ర గవర్నరుకు వూర్తి మద్దతు నిస్తూ అర్బిబిషన్ ఎన్‌సెంటి స్టెరర్ ఒక ప్రకటన చేశారు

ధర్మసాగర్ చెరువు నీరు

రైతులకు సరఫరాచేసే విషయమై పురపాలక సంఘం పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగలు ఆగస్టు 28

ధర్మసాగర్ చెరువులోని నీటిని ధర్మసాగర్ గ్రామవ్యజలకు ఇర్రిగేషన్‌కింద వదిలే విషయాన్ని పరిశీలించేందుకు వరంగలు పురపాలక సంఘ ప్రత్యేక సమావేశం రెండు రోజులు జరిగింది

రెండురోజులు జరిగిన చర్చలలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమార్గం కనిపెట్టాలని సభ్యులు అభిప్రాయపడ్డారు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి వరకు అధ్యక్షత వహించారు.

గతసంవత్సరం పురపాలక సంఘం రైతులకు నీటి సరఫరా చేశారు. కాని యీ ఏడు నిలిపి వేశారు.

ధర్మసాగర్ చెరువులోని నీటి మట్టం 80 అడుగులకన్నా ఎక్కువ లేకపోతే ఆచెరువులోని నీటిని వదలకూడదనిచీఫ్‌ఇంజనీరు, సూపరింటెండింగు ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అభిప్రాయ పడ్డారు.

వరంగలు పట్టణానికి రోజుకు 20 70 000 గ్యాలన్ల నీరుకావలసి వస్తున్నది పట్టణం పెరిగినకొదీనీటి అవసరం పెరుగుతున్నది నీటి సరఫరా పథకంక్రింద రు 56 లక్షలు వరంగలు పురపాలక సంఘానికి మంజూరు చేశారు.

బ్రెజిల్ మంత్రిమండలి రాజీనామా

బ్రెజిలియా, ఆగస్టు 28

బ్రెజిలియన్ మాజీ అధ్యక్షుడు జానియోక్వాడ్రాస్ మంత్రి వర్గం సభ్యులందరూ తమ పదవులకు రాజీనామా పత్రాలను మధ్యంతర అధ్యక్షుడు రామైరిమజ్జిలికి అందచేసినట్లు తెలుస్తున్నది.

వీరి రాజీనామాలవల్ల మాజీ అధ్యక్షుడు జానియోక్వాడ్రోస్ తిరిగి అధికారంలోకి రాగలడని భావిస్తున్నారు.

తిరుపతి అభివృద్ధికి పౌర సంఘం

:(o):

ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ధర్మకర్తల సంఘ తీర్మానం

తిరుపతి, ఆగస్టు 28

తిరుపతి పట్టణాన్ని అభివృద్ధి పరచాలని, ప్రభుత్వం చేసిన సూచనను ఆమోదిస్తూ ప్రభుత్వ ప్రతినిధులతోను, దేవస్థానం ప్రతినిధులతోను ప్రభుత్వఆ ఒక పౌర సంఘాన్ని ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవసానం ధర్మకర్తల సంఘం తీర్మానించింది.

ఈ సంఘ సమావేశం ఇటీవల ఢిల్లీలో అధ్యక్షుడు శ్రీ పి యస్ అప్పారావు అధ్యక్షతను జరిగింది

(ప్రభుత్వమూ తిరుపతిపురపాలక సంఘము కలిసి దేవస్థానం వారిని పట్టణ అభివృద్ధికి రు. 2 లక్షలు మంజూరు చేయమని కోరారు)

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రు 3 లక్షలు శ్రీ వేంకటేశ్వర భవనానికి రు. 2 లక్షలు, సర్వసహాయక నిధికి రు. 1 లక్ష మంజూరు చేస్తూ ధర్మకర్తల సంఘం వారు తీర్మానించారు ఈ సర్వసహాయక నిధిని చిన్నచిన్న దేవాలయాల అభివృద్ధికి వినియోగిస్తారు.

దేవస్థానంవారు త్రమరింపే బులిటిన్‌కు అనుభవజ్ఞుడైన ఒక సంపాదకుడ్ని 4 గురు సూపరింటెండెంట్లను నియమించటానికి కూడా తీర్మానించారు.

శేరుకు ఎన్ని గ్రాములు?

మెట్రిక్ తూనికలు వాడకంలోనికి వచ్చాయి. మెట్రిక్ యూనిట్లకే ధరలు చెబుతున్నారు. అయినా బేరసారాలలో ధరలు కట్టడం కొంచెం ఇబ్బందిగానే వుంది.

ఎందువల్ల?

మెట్రిక్ పద్ధతిని అనుసరించకపోవడమే కారణం. పాత తూనికలలోగాని లేదా పాత తూనికలనుబట్టి మెట్రిక్ కొలతలను గట్టిగాని వస్తువుల ధరలను అడుగుతూ, వుండడమే దీనికి కారణం.

ఒక శేరుకు 930 గ్రాములు
ఒక పౌనుకు 454 గ్రాములు

క్రమంగా ధరలను అడగాలంటే ఇలా అడగాలి

1 కిలోగ్రాము (1,000 గ్రాములు)
500 గ్రాములు

ఈ తూనికల ప్రకారం ధరలు అడిగితే తేలికగా బేరాలు జరిగిపోగలవు.

మీకు కావలసిన వస్తువుల ధరలను

పూర్తిమైన మెట్రిక్ యూనిట్లలో అడగండి

అది మీకు సహాయకారి వ్యాపారికి సహాయకారి

భారత ప్రభుత్వం జారీచేసిన ప్రకటన DA 61/388

'ఆస్ప్రో' వేసుకోండి ఒళ్ళు నొప్పులనుండి స్వస్థత పొందండి

స్వస్థత పొందండి!

పిపునొప్పులో మరియు ఇతర ఒళ్ళ నొప్పులతో ఎందుకు బాధపడతారు? 'ఆస్ప్రో' వేసుకోండి. నొప్పులు పోయినట్లు మీకు తెలుస్తాడు. మీకు అత్యంతముగా ఉపశమనము కలుగుతుంది. కాని తదుపరి కరిగే మందుకాదిదనము. లేక విస్రాంతి ఉంటదు.

'ఆస్ప్రో' నొప్పిని, తల నొప్పిని కొంత మరియు స్థూలాను మరియు ఒళ్ళ నొప్పులను పోగొట్టుతుంది.

మరలనిశ్చయముగా స్వస్థత పొందండి!



వెంటనే గుణము— కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి!

ఆస్ప్రో చేకూర్చే ఆరోగ్యము పొందండి హాయిగా - తాజాగా - హుషారుగా ఉండండి

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాద్-7 (ఆం. ప)

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించబడిన భవన నిర్మాణమునకై పి డబ్లు డి కంట్రాక్టర్ల వద్ద నుండియు పేరొందిన కంపెనీల నుండియు సీలు చేయబడిన టెండర్లు ది 15.9.61 వరకు 12 గంటల వరకు తీసికొనబడును అదే దినమున తెరవబడును నిర్మాణ సంబంధమైన నియామావళి టైపు చేయబడిన టెండరు షెడ్యూల్లు అరవై దినములందు, పనిచేయు కాలములో యూనివర్సిటీ ఇంజినీర్ కార్యాలయములో ది 1.9 61 నుండి 13 9 61 వరకు రూ.15 80 చెల్లించిన మీదట ఇవ్వబడును.

క్రమ సం	పనియొక్క పేరు	కంట్రాక్టు మొత్తం	ధరావతు మొత్తము	కంట్రాక్టు ఫారము	పని పూర్తి చేయవలసిన కాలము
	హైదరాబాద్ ఎక్స్ రసిడెన్సిలో పనుస్సు కాలేజీలో పుమెన్స్ హాస్టలు	రూ 2 080 00/-	రూ. 5200/-	శె 2-	ఒక సంవత్సరము

(1) పై నిర్మాణము ఎగ్రిమెంటు బాండు సంతకము చేసిన తేదీ లగాయతుపై నుదహరింప బడిన కాలములో పూర్తి చేయవలయును
(2) పైనిర్మాణము ఎం డి ఎస్ ఎస్ మరియు ఎడెండా స్పెసిఫికేషను ననుసరించి చేయవలయును
(3) రాబడి పన్ను, సెలుటాక్స్ చెలించినట్లు సరిఫికేటు పొందిన వారే టెండర్ల ఇచ్చుటకర్హులు.
(4) పెనాల్టీ కమిటీ వారు కారణము చూపకయే ఒకటి గాని అన్నియు గాని టెండర్ల నిరాకరింపబడు, లై యున్నారు
(5) పనిపూర్తి పైకము యూనివర్సిటీ ఇంజనీరు గారి పేర క్రాసు బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా చెలించ వలెను.

యూనివర్సిటీ ఇంజినీర్
ఉస్మానియా యూనివర్సిటీ-హైదరాబాద్